

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



బుధవారం | 12-6-2024 | పేజీలు: 14 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 71

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: షష్ఠి రా. 7.17 తదుపరి సప్తమి; నక్షత్రం: మఖ రా. 2.12 తదుపరి పుబ్బ; వర్జ్యం: మ. 12.55-2.41; దుర్ముహూర్తం: ఉ. 11.49-12.41; అమృతఘడియలు: రా. 11.32-1.19; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45

తాడేపల్లిగూడెం సిటీ

Tadepalligudem | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



SCHOLARSHIP ALERT

FAEA Scholarship

Description: FAEA Scholarship 2024-25 is an opportunity offered by the Foundation for Academic Excellence and Access (FAEA) to Class 12 passed or first-year undergraduate students pursuing degrees in Arts, Commerce, Science, Engineering, or other technical and professional fields at any Indian institution.

Eligibility: Open for Class 12 students or first -year undergraduate students enrolled in a program offered by a recognized university, institution, or college in India, in fields including Arts, Commerce, Science, Medical, Engineering, or other technical or professional disciplines. Applicants must belong to a so cially and economically disadvantaged community, categorised as SC, ST, OBC, or BPL.

Prizes & Rewards: Tuition fees, maintenance allowance or hostel/mess charges and other allowances

Last Date to Apply: 30-06-2024 *Application:* Online only

Short Url: www.b4s.in/aj/FAEA2

NextGen Edu Scholarship



Description: Buddy4Study in collaboration with EY Global Delivery Services is inviting applications through NextGen Edu Scholarship 2024-25 - a social impact initiative. Class 11 students enrolled in private or government schools across India are eligible to receive financial support for their studies.

Eligibility: Students studying in Class 11 at any private/government school across India are eligible to apply. Applicants must have secured a minimum of 60% in their Class 10. They must have an annual family income up to INR 3 lakh from all sources.

Prizes & Rewards: Scholarship of INR 15,000

Last Date to Apply: 26-06-2024 *Application:* Online only

Short Url: www.b4s.in/aj/EYGDS1

Eternal University's Scholarship Aspiring Young Women 2024-27

Description: Eternal University in collaboration with NavGurkul and Sri Badrika Ashram, invi tes applications for its BCA program from Class 12 passed female students domiciled in Himachal Pradesh, Punjab, and neighbouring states.

Eligibility: Open for female Indian nationals between the ages of 16 and 28 years. Applicants must be domiciled in Punjab, Himachal Pradesh, or neighbouring areas, and have passed Class 12 from a recognised institution. Students must be willing to pursue a BCA program at the university and have an annual family income of not more than 6 lakhs.

Prizes & Rewards: A waiver of 3.25 lakhs towards tuition fees, accommodation, food, and a laptop for the course duration.

Last Date to Apply: 30-06-2024 *Application:* Online only

Short Url: www.b4s.in/aj/BCAY1

buddy4study.com

దిక్సూచి DIKSUCHI

కోర్ బ్రాంచెస్‌లో కీలకం మెకానికల్ ఇంజనీరింగ్

యాంత్రీకరణతో కలిగిన ప్రయోజనాలు ఎన్నో. మానవ నాగరికతలో అది చెప్పుకోదగ్గ మైలురాయి. యంత్రం ఎలా పనిచేస్తుందో తెలియాలంటే మెకానికల్ ఇంజనీరింగ్‌పై అవగాహన ఉండాలి. ఈ డిసిప్లిన్‌పై అవగాహనకు తోడు అధ్యయనంతో వచ్చే ఉద్యోగాలు, కెరీర్ పరంగా ఎదుగుదల ఎలా ఉంటుందో చూద్దాం.



కదలిక ఉన్న పరికరాల డిజైన్, అభివృద్ధి, ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులు సహా సమస్తం మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి వస్తాయి. మానవుడి రోజువారి జీవితంతో ఈ సబ్జెక్టుకు విడదీయరాని అనుబంధం ఉంది. నివశిస్తున్న భవనంతో మొదలుకుని డ్రైవ్ చేసే వాహనం వరకు చాలా వాటిని మెకానికల్ ఇంజనీరింగ్ ఉనికికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ప్రాబ్లమ్ సాల్వింగ్ కూడా ఇందులో భాగం. సైన్స్, మేథ్స్ ఉపయోగించి మెకానికల్ ఇంజనీర్లు పలు సమస్యలకు పరిష్కారాన్ని కనుగొంటారు. గతాన్ని ఆధారం చేసుకుని మరింత మెరుగైన యంత్రాలను కూడా సూచిస్తారు. టెక్నాలజీతో వచ్చిన అడ్వాన్స్‌మెంట్ ఫలితంగా వివిధ ప్రక్రియల మెరుగుదలకు తోడు సమస్యలకు మంచి పరిష్కారం చూపగలుగుతారు. అందుకే మెకానికల్ ఇంజనీర్లు బయోమెడికల్, మాన్యుఫాక్చరింగ్, కన్‌స్ట్రక్షన్, ఆటోమేటివ్ రంగాల్లో ఉపాధిని పొందగలుగుతున్నారు. మెడికల్ డివైజ్‌లు, ఎలివేటర్లు, ఇంజన్లు తదితరాలన్నింటిలో మాన్యుఫాక్చరింగ్, డిజైనింగ్ పనులు సక్రమంగా నిర్వహించగలుగుతున్నారు.

వివిధ బ్రాంచ్‌లు

మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి పలు బ్రాంచీలు వస్తాయి. ఆడిటివ్ మాన్యుఫాక్చరింగ్, అడ్వాన్స్‌డ్ మెకట్రానిక్స్ అండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఆటోమేషన్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్, ఆటోమొబైల్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్, ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఆటోమేటివ్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ, మెకానికల్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ అండ్ మెకట్రానిక్స్ ఇంజనీరింగ్(ఆడిటివ్ మాన్యుఫాక్చరింగ్), మెకానికల్ అండ్ రైల్ ఇంజనీరింగ్, మెకానికల్ అండ్ స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్(ఆటోమొబైల్), మెకానికల్ ఇంజనీరింగ్(ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్), మెకానికల్ ఇంజనీరింగ్(మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్), మెకానికల్ ఇంజనీరింగ్(ప్రొడక్షన్), మెకానికల్ ఇంజనీరింగ్(వెల్డింగ్ టెక్నాలజీ), మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమొబైల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిజైన్, మెకట్రానిక్స్ ఇంజనీరింగ్, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్, ఆటోమేటివ్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ, ఆటోమొబైల్ సర్వీసింగ్ వంటివన్నీ మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకే వస్తాయి.

కెరీర్ అవకాశాలు

కౌన్సెలింగ్ గైడెన్స్

పలు కంపెనీలు వీరికి జాబ్స్ ఇస్తున్నాయి. గోద్రెజ్, మహీంద్రా అండ్ మహీంద్రా, లారెన్స్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి), కిర్లోస్కర్, థెర్మాక్స్, అశోక్ లేలాండ్, బీహెచ్ఈఎల్, ఇస్రో, కోల్ వంటి టాప్ పర్ఫార్మింగ్ కంపెనీలు వీరికి ఇచ్చే జాబ్స్ చాలా ఉపయోగకరంగా, వృత్తిలో ఎదిగేందుకు వీలు కల్పించే విధంగా ఉంటాయి. నిజానికి అకడమిక్ గ్యాప్‌ని పూరించేందుకు బీటెక్ కోర్సు తోడ్పడుతుంది. నైపుణ్యం, జాబ్‌లో ఇంప్రూవ్‌మెంట్‌కు అవసరపడుతుంది. అందుకే చదువుతున్నప్పుడే ఇండస్ట్రియల్ ఎక్స్‌పోజర్ చాలా అవసరం. లోతైన అవగాహన కోసం పీజీ చేస్తే ఇంకా మంచిది. మెకానికల్ ఇంజనీరింగ్‌లో లెక్కలేనన్ని అవకాశాలు ఎదురు చూస్తూ ఉంటాయి. సంబంధిత అవగాహన, నైపుణ్యాలను అనుసరించి విలక్షణమైన జాబ్స్‌ను పొందవచ్చు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్: పెద్ద పెద్ద నిర్మాణాల్లో మరొక భవన నిర్మాణంలోనూ మెకానికల్ ఇంజనీర్ అవసరం ఉంటుంది. వెంటిలేషన్, కూలింగ్, హీటింగ్ వంటి పనులు అక్కడ ఉండే వారికి ఎలాంటి అపాయం కలుగని రీతిలో ఉండేందుకు మెకానికల్ ఇంజనీర్ల సూచనలు, సలహాలు అవసరమవుతాయి.

ఆటోమేటివ్ ఇంజనీర్: ఆటోమోటివ్ ఇండస్ట్రీలో వివిధ వాహనాల ఉత్పత్తి, డిజైనింగ్‌లో వీరి సేవలు అవసరమవుతాయి. ఇందులో మళ్ళీ కస్టమర్, మిలిటరీ వాహనాలంటూ ప్రత్యేకంగానూ ఉంటాయి. సురక్షితంగా కొత్త ఫీచర్లు, ప్రత్యామ్నాయ ఇంధనాలు, ఏరోడైనమిక్స్ తదితరాల్లో మెకానికల్ ఇంజనీర్ల పాత్ర ఉంటుంది.

రోబోటిక్ ఇంజనీర్: రోబోటిక్స్ నిర్మాణం, ప్లాన్, నిర్వహణలో పాలుపంచుకోవాలి. డిజైన్, టెక్నాలజీకి తోడు హెల్త్‌కేర్, మెడికల్ డివైజ్‌ల కోసం రోబోట్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

ప్రాసెస్ ఇంజనీర్: తార్కికంగా ఆలోచించడం, సరికొత్తగా చేయాలన్న ఆలోచన - అమలుపై ఆసక్తి ఉన్న మెకానికల్ ఇంజనీర్లు బీటెక్ తరవాత ప్రాసెస్ ఇంజనీరింగ్‌ను ఎంచుకోవాలి. సంబంధిత విధానాల మెరుగుదలలో ప్రాసెస్ ఇంజనీర్ల పాత్ర ఇతోధికంగా ఉంటుంది. వాటర్ అండ్ పవర్ సప్లయ్, ఫార్మాస్యూటికల్స్ డ్రగ్ మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీలో వీరి అవసరం చాలా ఉంటుంది.

మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్: వస్తువుల ఉత్పత్తికి అవసరమైన మెషీన్ల డిజైనింగ్ మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్ పరిధిలోకి వస్తుంది. మెషీన్ విభాగాలు వేటినైనా వీరే రూపొందిస్తారు. అప్లయిన్సెస్ నుంచి ఫుడ్ వరకు వాటికి అవసరమైన పరికరాలను ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది.

ప్రాజెక్ట్ మేనేజర్: వివిధ పనులను ప్రాజెక్టులుగా మలిచి టీమ్‌లను సదరు సంస్థలు నియమిస్తాయి. వారందరితో సక్రమంగా పనిచేయిస్తేనే సదరు ప్రాజెక్ట్ పని పూర్తవుతుంది. ప్రాజెక్టుకు మేనేజర్‌గా అనుభవం బాగా ఉన్న వ్యక్తులను నియమిస్తారు. తమ టీమ్‌లోని సభ్యులతో సమర్థంగా పనిచేయించడమే కాదు, ఫలితాలను రాబట్టే పనిని వీరు చేయాల్సి ఉంటుంది. ఇందులోనూ ఎక్స్‌పీరియెన్స్‌డ్ మెకానికల్ ఇంజనీర్లు నేతృత్వం వహిస్తారు.

సర్వీస్ అండ్ మెయింటెనెన్స్ ఇంజనీర్: కస్టమర్ బిల్డింగ్‌లో వీరుంటారు. యంత్రాలు సమర్థంగా, నిరంతరాయంగా పనిచేసే విషయంలో నిమగ్నమై ఉంటారు. క్లయింట్ విజిట్స్, మెషీన్ల చెకింగ్, పనికిరాని వాటిని తొలగించి కొత్తవాటిని ఉంచడం వంటి పనులు ఉంటాయి.

మెటీరియల్స్ ఇంజనీర్: వివిధ యంత్రాల ఉత్పత్తిలో మెటీరియల్ సేకరణ, పరీక్షించడం, మోడిఫై, ఎవాల్యుయేషన్ పనులు ఉంటాయి.

కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీర్: ఫ్యాక్టరీ లేదంటే పనిచేసే చోట పరిశోధన, డిజైన్, డెవలప్‌మెంట్, సిస్టమ్స్ ఇన్‌స్టలేషన్ పనులు ఉంటాయి. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వీరిదే.

ప్రొఫెసర్స్, లెక్చరర్స్: మెకానికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ లేదంటే యూజీసీ నెట్/సీఎస్ఐఆర్ ఎగ్జామ్‌లో క్వాలిఫై అయితే ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో బోధకులుగా రాణించవచ్చు. అంటే అకడమిక్ వాతావరణంలో ఉండొచ్చు.

ప్రభుత్వ ఉద్యోగాలు: యూపీఎస్సీ నిర్వహించే ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ రాసి ఎంపికైతే ఆరంభంలోనే మంచి జీతం, అధికారిక హోదా తద్వారా సక్సెస్‌ఫుల్ కెరీర్‌ను నిర్మించుకోవచ్చు. ప్రభుత్వంలో నీటిపారుదల వ్యవస్థలు మొదలుకుని పలు ఇతర విభాగాల్లో మెకానికల్ ఇంజనీర్లు అవసరమవుతారు.

ఆంత్రప్రెన్యూర్‌షిప్: బాస్‌గా మారడం అన్నమాట. సొంతంగా పైకి ఎదగాలన్న ఆకాంక్ష ఉంటే అందుకు సొంత ఆలోచనలు తోడైతే ఇండిపెండెంట్‌గా యూనిట్ పెట్టుకోవచ్చు. ఒకరి కింద పనిచేయాల్సిన అవసరం ఉండదు. తానే మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు.

ప్రయోజనాలు

మనిషి దైనందిన జీవితంతో ముడిపడినది మెకానికల్ ఇంజనీరింగ్. అందులో భాగంగా వివిధ పరిశ్రమల్లో తలెత్తే సమస్యల పరిష్కారంలో మెకానికల్ ఇంజనీర్లు విశిష్ట పాత్రను పోషిస్తారు. మెషీన్స్‌కు సంబంధించి మాన్యుఫాక్చరింగ్, డిజైనింగ్, మెయింటెనెన్స్, అనాలిసిస్ కాన్సెప్టులు బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులో భాగం. ఈ నాలుగేళ్ళ కోర్సు మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఉజ్వల కెరీర్‌కు రహదారిని నిర్మిస్తుంది. మేథ్స్, ఫిజిక్స్, ఇంజనీరింగ్ గ్రాఫిక్స్, థియరీ ఆఫ్ మెకానిక్స్, మెషీన్ డ్రాయింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ తదితరాలు కోర్సులో ఉంటాయి. మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్, డిజైన్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించి నైపుణ్యాల పెంపునకు పై అంశాల అధ్యయనం ఉపయోగపడుతుంది. సంబంధిత నైపుణ్యాలకు పదునుపెట్టుకోవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం లభిస్తుంది. వివిధ ఉత్పత్తులకు అవసరమైన యంత్రాల నిర్మాణం, మెరుగుదలలోనూ పాత్ర ఉంటుంది. మొత్తమ్మీద యంత్ర పురోగతితో మానవాభివృద్ధి ముడిపడి ఉందన్న అవగాహన ఉంటే సమాజంలో మెకానికల్ ఇంజనీర్ల అవసరం ఎంత అన్నది అర్థమవుతుంది. అవకాశాలకు ఆకాశమే హద్దు అన్న విషయమూ అవగతమవుతుంది.



ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు
డైరెక్టర్, ఎన్ఐటీ రాయపూర్

సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నలు 'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/0hymA9Rలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

రాయన్ రాక ఖాయం



హీరో ఇమేజ్‌ను పక్కనపెట్టి ఎలాంటి పాత్రలో అయినా ఇట్టే ఇమిడిపోయే నటనా చాతుర్యం ధనుశ్ సొంతం. తమిళ చిత్రాలతో మొదలైన ఆయన నట ప్రస్థానం హాలీవుడ్ దాకా చేరింది. కోట్లాది మంది అభిమానుల ఆదరణ సొంతం చేసుకుంది. 'ఇంత సాధించాం ఇక చాల్లే' అనుకోకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఆయన త్వరలో తన 50వ చిత్రం 'రాయన్'తో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ సినిమాను ధనుశ్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. సందీప్ కిషన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. మేకర్స్ మంగళవారం రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. జూలై 26న 'రాయన్'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఏషియన్ సురేశ్ ఎంటర్టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ధనుష్ శక్తిమంతమైన లుక్‌లో కనిపించారు. కాళిదాస్ జయరామ్, ఎస్.జె సూర్య, సెల్వ రాఘవన్, అపర్ణ బాలమురళి, దుషార విజయన్ ప్రధాన తారాగణం. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: ఓం ప్రకాశ్. ఎడిటర్: ప్రసన్న జికె

రవితేజ 75వ సినిమా!



స్వయంకృషితో స్టార్ ఎదిగిన నటుడు రవితేజ. కామెడీ టైమింగ్‌లో, విలక్షణమైన డైలాగ్ డెలివరీతో ఆడియన్స్‌ను ఆకట్టుకొన్న ఆయన కొత్త చిత్రం మంగళవారం ప్రారంభమైంది. ఇది ఆయనకు 75వ సినిమా కావడం విశేషం. సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న శ్రీలీల క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించడం విశేషం. ఈ చిత్రంతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' చిత్రానికి మాటల రచయితగా, 'సామజవరగమన' సినిమాకు స్క్రీన్‌ప్లే రచయితగా పని చేసి మంచి గుర్తింపు పొందిన భాను భోగవరపు ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 109వ చిత్రానికి మాటలు రాస్తున్నారు. ఆ చిత్రం నిర్మాణంలో ఉండగానే ఆయనకు దర్శకుడిగా అవకాశం రావడం గమనార్హం. పలు విజయవంతమైన చిత్రాలను నిర్మిస్తున్న సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినోదంతో కూడిన పూర్తి మాస్ పాత్రలో రవితేజను చూడాలని కోరుకుంటున్న ఆయన అభిమానులకు ఈ సినిమా ఫుల్ జోష్ ఇస్తుందని దర్శకనిర్మాతలు వెల్లడించారు. మంగళవారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: నందు సవిరిగాన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, సమర్పణ: శ్రీకర్ స్టూడియోస్.



సీనియర్ నటుడు అర్జున్ కుమార్తె వివాహం



సీనియర్ నటుడు అర్జున్ కుమార్తె ఐశ్వర్య వివాహం సోమవారం రాత్రి చెన్నైలో జరిగింది. అర్జున్ నిర్మించిన యోగాంజనేయస్వామి దేవాలయంలోనే ఈ పెళ్లి సంప్రదాయబద్ధంగా జరిగింది. తమిళ హాస్యనటుడు తంబి రామయ్య కుమారుడు ఉమాపతి పెళ్లి కొడుకు. కొన్ని తమిళ చిత్రాల్లో హీరోగా నటించారు. ఈ పెళ్లికి విశాల్, కార్తి, సముద్రఖని, కె.ఎస్.రవికుమార్, ఎస్.ఆర్.ప్రభు, విజయ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

యేవమ్ అందరికీ మంచి బ్రేక్ ఇస్తుంది



చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్, ఆషు రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'యేవమ్'. ప్రకాశ్ దంతులూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి నవదీప్, గోపరాజు నిర్మాతలు. ఈ శుక్రవారం సినిమా విడుదలవుతోన్న సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో విష్వక్ సేన్ మాట్లాడుతూ "నేను బాగా గౌరవం ఇచ్చే కోస్టార్స్‌లో చాందిని ఒకరు. పలువురు మహిళలు ఉన్న ఈ సినిమా టీమ్‌ను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. అందరికీ ఈ చిత్రం మంచి బ్రేక్‌నిస్తుంది" అని అన్నారు. డైరెక్టర్ సందీప్ రాజ్ మాట్లాడుతూ "ఇదొక డిఫరెంట్ థ్రిల్లర్. ఇంటర్వెల్, పతాక సన్నివేశాలు ఊహించని విధంగా ఉంటాయి" అని చెప్పారు. "మనసుపెట్టి, నిజాయితీగా చేసిన ప్రయత్నం ఈ సినిమా" అని నిర్మాత నవదీప్ అన్నారు. చిత్ర దర్శకుడు ప్రకాశ్ దంతులూరి మాట్లాడుతూ "ఆసక్తికరంగా ఉండే వినోదాత్మక థ్రిల్లర్ 'యేవమ్'" అని చెప్పారు. చాందినీ చౌదరి మాట్లాడుతూ "ఇందులో నాది పోలీస్ పాత్ర అనగానే యాక్షన్ ఓరియెంటెడ్‌గా ఉంటుందని అనుకున్నాను. అయితే యాక్షన్‌తో పాటు అన్ని షేడ్స్ నా పాత్రలో ఉన్నాయి" అని చెప్పారు.

రౌడీ రిలీజ్‌కు రెడీ



కేజీఎఫ్ ఫేమ్ యశ్ హీరోగా నటించిన ఓ కన్నడ చిత్రం 'రాజధాని రౌడీ' పేరుతో తెలుగులో విడుదలవుతోంది. షీనా కథానాయిక. కేవీ రాజు దర్శకుడు. ఈ నెల 14న ఈ చిత్రం విడుదలవుతోంది. సంతోష్ ఎంటర్టైన్‌మెంట్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ 'మాదక ద్రవ్యాలు, మద్యపానం బారినపడిన నలుగురు యువకులు తమ జీవితాలను ఎలా నాశనం చేసుకున్నారు అనే పాయింట్ చుట్టూ కథ సాగుతుంది. వినోదానికి చక్కటి సందేశాన్ని జోడించి తెరకెక్కించాం' అని తెలిపారు. 'ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్ పోలీస్ ఆఫీసర్‌గా కీలకపాత్రలో నటించారు. ముమైత్‌ఖాన్ పాత్ర ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉంటుంది' అని దర్శకుడు అన్నారు.

సీతాకోక చిలుకై ఎగిరింది



చిమటా రమేశ్‌బాబు స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'నేను కీర్తన'. రిషిత, మేఘన కథానాయికలు. సీ లక్ష్మీకుమారి నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవలే ఈ చిత్రం నుంచి 'సీతాకోక చిలుకై ఎగిరింది మనసే' అంటూ సాగే యుగళ గీతాన్ని నిర్మాత సాయి రాజేశ్ చేతుల మీదుగా యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ 'ఫస్ట్‌కాపీ సిద్ధమైంది. పాటలు, ఫైట్స్ మా చిత్రానికి ప్రత్యేకాకర్షణ. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/mv5nFAq లో చదవండి.

క్లైమాక్స్ గుర్తుండిపోతుంది



'సెహరి' సినిమాతో దర్శకుడిగా తొలి చిత్రంతోనే ప్రేక్షకుల దగ్గర మంచి మార్కులు కొట్టేశారు జ్ఞానసాగర్ ద్వారక. ఆయన దర్శకత్వం వహించిన రెండో సినిమా 'హరోం హర'. సుధీర్‌బాబు నటించిన ఈ చిత్రాన్ని సుమంత్.జి.నాయుడు నిర్మించారు. ఈ శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక మీడియాతో ముచ్చటించారు. "యాక్షన్ సినిమాలు చేయడమంటే నాకు చాలా ఇష్టం. 'హరోంహర' ఒక న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. 1990ల నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ చిత్రంలో చాలా మాస్ ఎలిమెంట్స్, ఎలివేషన్స్ ఉంటాయి. వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ కథను రాసుకున్నాను. ఇందులో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేసే కథానాయకుడు.. గన్ మేకింగ్ మొదలుపెట్టి పవర్‌ఫుల్ సుబ్రమణ్యంగా ఎలా మారాడన్నది సినిమా కథ. లవ్, యాక్షన్, ఎమోషన్, సెంటిమెంట్‌తో పాటు ఆధ్యాత్మిక అంశాలు కూడా ఉంటాయి. సినిమాలో సుధీర్‌బాబు నటన అద్భుతంగా ఉంటుంది. కుప్పం యాసలో ఆయన ఇరగదీశారు. సినిమాకు మ్యూజిక్, విజువల్స్ బాగా వచ్చాయి. ఈ సినిమా థియేటర్లలో చూస్తున్న ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇస్తుంది. క్లైమాక్స్ అయితే ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని చెప్పారు.

కన్నడ హీరో దర్శన్ అరెస్టు



ప్రియురాలి కోసం ఓ వ్యక్తిని హత్య చేయించారన్న ఆరోపణలతో ప్రముఖ కన్నడ హీరో దర్శన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నటి పవిత్ర గౌడతో దర్శన్ సన్నిహితంగా ఉండేవారు. ఈ నేపథ్యంలో పవిత్రకు అసభ్యకర సందేశాలు పంపిన రేణుకాస్వామి (33) దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్య కన్నడ ఇండస్ట్రీని కుదిపేసింది. దర్శన్ సూచనల మేరకే ఈ హత్య జరిగినట్టు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మైసూర్‌లో దర్శన్‌ను, ఆయన ప్రియురాలు పవిత్ర గౌడను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. దీంతో ఇప్పటివరకు రేణుకాస్వామి హత్య కేసులో సంబంధం ఉన్న మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్టు మంగళవారం ప్రకటించారు. రేణుకాస్వామి ఓ మెడికల్ షాపులో పనిచేసేవాడు. ఆయన ఇటీవల పవిత్రగౌడపై సోషల్ మీడియాలో అసభ్య సందేశాలు పోస్టు చేశారని ఆరోపణలున్నాయి. ఇదే విషయాన్ని ఆమె నటుడు దర్శన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చిత్రదుర్గలోని దర్శన్ అభిమాన సంఘం ముఖ్యుడు రాఘవేంద్రకు సమాచారం ఇచ్చి, రేణుకాస్వామిని బెంగళూరుకు రప్పించారు. కామాక్షిపాళ్యలోని దర్శన్ అనుచరుడికి చెందిన కారుషెడ్‌లో ఈ నెల 8న రేణుకాస్వామిపై దాడి చేసి చంపేశారు. పోలీసులు దర్యాప్తులో 11 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ హత్యతో సంబంధం ఉన్న దర్శన్, పవిత్రలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పవిత్రగౌడ ఏ1 కాగా, దర్శన్ ఏ2గా ఉన్నారు. వారిని మంగళవారం సాయంత్రం 24వ ఏసీఎంఎం కోర్టు ముందు హాజరు పరిచారు.

- బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 12-6-2024

Tadepalligudem | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

తాడేపల్లిగూడెం సిటీ

సంకల్ప బలం, క్రమశిక్షణ కలిగి ఉండాలి : కలెక్టర్



పెదవేగి, జూన్ 11 : సంకల్ప బలం, క్రమ శిక్షణ ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేశ్ అన్నారు. పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయం (జేఎన్వీ)లో జరుగుతున్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణలో భాగంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ మాట్లాడుతూ.. 'విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంటుంది. సంకల్పబలం ఎంతటి సమస్యనైనా తేలిగ్గా పరిష్కరిస్తుంది. ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు దోహదపడుతుంది. వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి, జీవన నైపుణ్యం, జాతీయ సమైక్యత, జాతినిర్మాణం అంశాలపై అవగాహన కల్పించడానికి ఎన్‌సీసీ శిక్షణ ఉపయోగపడుతుంది'.. అన్నారు. ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.ముఖర్జీ, హవల్దారు సత్యరాజ్, నవోదయ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎస్ఎస్.చంద్రశేఖర్, పెదవేగి తహసీల్దారు సూర్యప్రభ పాల్గొన్నారు.

రండి.. చూడండి!

నేడు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం.. కూటమిలో ఉట్టి పడుతున్న ఉత్సాహం

సార్వత్రిక ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ఘన విజయం. జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు ఎంపీ స్థానాన్ని కూటమి ఏకపక్షంగా గెలిచింది. ప్రజా తీర్పు పెను సునామీలా వైసీపీని తుడిచి పారేసింది. ఈ నేపథ్యంలో కూటమి పక్షాన నేడు ముఖ్య మంత్రిగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున ప్రజలు గన్నవరం దిశగా ప్రయాణం ఆరంభించారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వేలాది మంది ప్రత్యేక వాహనాల్లో ఆర్టీసీ బస్సుల్లో తరలి రావడానికి సొంత ఏర్పాట్లు చేసుకున్నారు.

- భారీగా తరలివెళ్తున్న జనం
- మంగళవారం రాత్రి నుంచే ఏర్పాట్లు
- ఏలూరు సమీపాన దూరప్రాంతం నుంచి వచ్చేవారికి అల్పాహార ఏర్పాట్లు
- ప్రతి నియోజకవర్గానికి నాలుగు బస్సులు
- ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెంలో ఎల్‌ఈడీ స్ర్కీన్లు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కేడర్‌కు ఈ రోజు మహా పండుగ. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కేడర్ కూటమి ప్రమాణ స్వీకారం కనులారా చూసేందుకు గడిచిన మూడురోజులుగా ఉత్సాహ పడుతున్నారు. ఏ పరిస్థితుల్లోనూ తాము ప్రమాణస్వీకార ప్రాంతానికి తరలి వెళ్ళాల్సిందేననే పట్టుదలతో మంగళవారం రాత్రి నుంచే దూరప్రాంతాలైన శ్రీకాకుళం, విశాఖపట్నం కొంతమంది యువకులు ఉత్సాహంగా బైక్‌లపై ప్రయాణం ఆరంభించారు. మరికొంతమంది తమ ప్రైవేట్ వాహనాల్లో తెల్లవారుజాము నాటికి ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతానికి చేరుకుని ఆ తదుపరి గన్నవరం చేరేందుకు సన్నాహాల్లో ఉన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతుండటంతో ఆ మేరకు బీజేపీ కేడర్ హాజరయ్యేందుకు సొంత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆయా నియోజక వర్గాల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలంతా తమ వారందరికి దిశ నిర్దేశం చేశారు. కొందరి ముఖ్యనేతలు అందరికి ప్రభుత్వ పక్షాన పాస్‌లు అందేలా చూశారు. వాహనాలతో తరలివెళ్ళే నేతలు కొందరికి కారుపాస్‌లు సమకూర్చారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, కైకలూరు, నూజివీడు నియోజక వర్గాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నేతలు కూటమి పక్షాన హాజరు కాబోతున్నారు. సీనియర్ నేతలు అందరికి వి.వి.ఐ.పి పాస్‌లను అందజేశారు. దీనికి తోడు శ్రీకాకుళం నుంచి గన్నవరం వరకు మార్గాన పెద్దఎత్తున ట్రాఫిక్ జామయ్యే అవకాశాలు ఉండడంతో సాధ్యమైనంత మేర ముందుగానే సభా ప్రాంగణానికి హాజరు కావాల్సిందిగా పోలీస్ వర్గాలు ఇప్పటికే సూచనలు చేశాయి. సభకు హాజరయ్యే మహిళా నేతలు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు.



ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించేందుకు ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఎల్‌ఈడీ స్ర్కీన్

ఎల్‌ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు

ఇదిలా ఉండగా బుధవారం జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నేరుగా తిలకించేందుకు వీలుగా ఎక్కడికక్కడ ఎల్‌ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో, రామకోటి మైదానంలో రెండు ఎల్‌ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేసి చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని స్వయంగా వీక్షించేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల కల్లా వీక్షకులు ఆయా ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. నూజివీడులో రోటరీ కల్యాణమండపంలో, జంగారెడ్డిగూడెంలో ఆలపాటి గంగా భవాని కల్యాణ మండపంలో, కాస్త పెద్ద ఎల్‌ఈడీ టీడీలు ఉన్నచోట్ల ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా ప్రజలకు అనువుగా వీక్షణ ఏర్పాట్లను చేస్తున్నారు.

నియోజకవర్గానికి నాలుగు బస్సులు

నియోజక వర్గానికి నాలుగు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఆయా నియోజక వర్గాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కేడర్ యావత్తు ఈ బస్సుల్లోనే సర్దుకోవాలి. ముఖ్యనేతలు, పార్టీ బాధ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు వీలుగానే ఈ ఏర్పాటు చేశారు. ఇంకోవైపు నియోజక వర్గాల వారీగా మరికొంత మంది సొంత వాహనాలను సిద్ధం చేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయడంతో పాటు పాస్‌లను సమకూర్చారు. ఎవ్వరికి ఏ లోటు రాకుండా అన్ని ఏర్పాట్లను అధికారులు దగ్గరుండి చూసుకుంటున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల నుంచి తరలివచ్చే వారికోసం ఉదయాన్నే కొంచెం సేదతీరేందుకు ఉపాహారం అందించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏలూరు సమీపంలోని రామచంద్రా ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో, సమీపాన ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో, ఓల్డ్ నోవా ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీన్ని మంగళవారం సంబంధిత అధికారులు పరిశీలించారు. దూరప్రాంతాల నుంచి వస్తున్నందున వారి బాగోగులను ఉదయాన్నే చూడాల్సిందిగా కొంతమందికి బాధ్యతలు అప్పగించారు.



ఏలూరు రామకోటిలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్

కలెక్టరేట్‌కు విద్యుత్ కాంతులు..

ఏలూరు సిటీ : రాష్ట్రంలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కొలువు దీరబోతోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ముస్తాబవుతున్నాయి. ఇందులో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్‌ను, ఆర్ఆర్‌పేటలోని విద్యుత్ భవన్‌ను అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. విద్యుత్ కాంతులతో కలెక్టరేట్ భవనం విరాజిల్లుతోంది. ఆర్ఆర్‌పేటలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయం(విద్యుత్‌భవన్)ను విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు.



వాహనాల దారి మళ్ళింపు

ఏలూరు క్రైం : చంద్రబాబు బుధవారం ఉదయం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా వాహనాల దారి మళ్ళింపునకు జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. రాజమండ్రి వైపు నుంచి వచ్చే వాహనాలను భీమడోలు నుంచి ద్వారకా తిరుమల, కామవరపుకోట, చింతలపూడి మీదుగా హైదరాబాద్ వైపు లేదా విజయవాడకు వెళ్ళడానికి అనుమతి ఇస్తున్నారు. గుండుగొలను సెంటర్ నుంచి వాహనాలను దారి మళ్ళిస్తున్నారు. ఒక వేళ ఏలూరు వద్దకు వాహనాలు వస్తే జంగారెడ్డిగూడెం రోడ్డులో నుంచి, మరి కొన్నింటిని చింతలపూడి రోడ్డుకు పంపిస్తున్నారు. కలపర్రు టోల్‌గేటు వరకూ వాహనాలు వెళ్ళితే వాటిని తిరిగి వెనుకకు పంపించి ఏలూరు దుగ్గిరాల బైపాస్ వద్ద నుంచి కలపర్రు మీదుగా నూజివీడుకు పంపిస్తున్నారు. మరికొన్ని వాహనాలను సోమవరప్పాడు బ్రిడ్జి వద్ద నుంచి జంగారెడ్డిగూడెం వైపునకు, మరికొన్ని వంగూరు బ్రిడ్జి నుంచి చింతలపూడి రోడ్డు నకు పంపిస్తున్నారు. బుధవారం ఉదయం ఏలూరు మీదుగా వెళ్ళే వాహనాలను పోలీసులు తనిఖీలు చేసి పాస్ ఉంటేనే విజయవాడ వైపు పంపిస్తారు. విజయ వాడ వెళ్ళే బస్సులను నూజివీడు మీదుగా నడపడానికి చర్యలు చేపట్టారు. మరికొన్ని బస్సులు హనుమాన్‌జంక్షన్ నుంచి దారి మళ్ళించడానికి చర్యలు తీసుకున్నారు.

ఏపీఈఏపీ సెట్ ఫలితాల్లో అమ్మాయిలదే హవా!

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఈఏపీ సెట్ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదల లయ్యాయి. జిల్లా నుంచి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు మొత్తం 4,329 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 4204 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 3,257 మంది అర్హత సాధించగా 1,601 మంది బాలురు, 1,656 మంది బాలికలు ఉన్నారు. అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు మొత్తం 1,923 మంది రిజిస్టర్ చేసుకోగా, వీరిలో 1,794 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన వారిలో 1,599 మంది అర్హత సాధిం చగా, బాలురు 386 మంది, బాలికలు 1,213 మంది ఉన్నారు. అబ్బాయిల కంటే అమ్మాయిలే మెరుగైన ఫలితాలు సాధించారు.





కూటమి ముందు సవాళ్లు ఎన్నో..!

- ఎన్నికల హామీలపై అప్పుడే జనంలో ఉత్కంఠ
- పోలవరం దగ్గర్నుంచి ఎత్తిపోతల వరకు అన్ని పూర్తిచేయాల్సిందే
- సూపర్‌సిక్స్ జీవం పోసేలా జనం ఆశలు
- అక్రమ కేసుల నుంచి ప్రజలను బయటపడేయాల్సిందే
- కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చాల్సిందే
- ప్రజాపాలన సాగాలి.. ఇది కొత్త ప్రభుత్వంపై ప్రజా ఆకాంక్ష



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

ప్రజా ఆకాంక్షకు అనుగుణంగా కూటమి నూతన ప్రభుత్వం నేడు కొలువుతీరనుంది. జిల్లాలకు జిల్లాలే వైసీపీని తుడిచిపెట్టి కూటమి పక్షాన ఏకపక్ష తీర్పును ఇచ్చిన ప్రజలను రానున్న ఐదేళ్ళలోనూ నూతన ప్రభుత్వం సంతృప్తి పరచాల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్రం యావత్తు అప్పులమయం అయింది. ఇలాంటి తరుణంలో కొత్త ప్రభుత్వానికి పెనుసవాళ్ళు ఎదురుకానున్నాయి. వీటన్నింటిని అధికమిస్తేనే ప్రజా ఆకాంక్ష నెరవేర్చిన వారు అవుతారు.

- తాము అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే పోలవరం నిర్మాణం చేపట్టి శరవేగంగా పూర్తి చేస్తామని కూటమి పక్షాన ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చంద్ర బాబు, పవన్‌లు ప్రజలకు భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు ఇప్పటికే 78 శాతం పనులు పూర్తి అయ్యాయి. అత్యంత కీలకమైన ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్‌డ్యామ్ నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే కొట్టుకుపోయి ప్రధాన డ్యామ్ నిర్మాణానికి ఆటంకంగా ఉన్న డయా ఫ్రమ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందే. నిర్వాసిత కుటుంబాలు కోరుకున్నట్టుగా పరిహారం చెల్లించాల్సి ఉంది. ఇలా ఒకటేంటి పోలవరం ప్రాజెక్టు పనులకే వేల కోట్లు అవసరం. ఈ దిశగానే ముళ్ళ కంచెలను దాటుకుని కేంద్రం సాయంతో చంద్రబాబు ప్రభుత్వం ఎలాంటి విజయాలను సాధిస్తుందో చూడాలి. దీనికి తోడు ఈ ఐదేళ్ల బ్రష్టు పట్టిన చింతలపూడి ఎత్తిపోత లను తక్షణం ఆరంభించాలంటే 2700 కోట్లకు పైబడి నిధులు అవసరం. మిగతా ఎత్తిపోతలను సమీక్షించి రైతువారీ ఆశలను నెరవేర్చాల్సి ఉంది.
- కూటమి ప్రభుత్వానికి మరోసవాల్, జగనన్న కాలనీలు పూర్తి చేయడం, మూలన పడ్డ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులు సొంతం చేయడం. తాము అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లను సంపూర్తిగా లబ్ధిదారులకు అందించి తీరుతామని చంద్రబాబు ప్రకటించారు. దాదాపు 18 వేలకు పైగా గృహాలను నూజివీడు, ఏలూరు, జంగంగూడెం ప్రాంతాల్లో ప్రజలకు అందించాల్సి ఉంది. ఇప్పటికే ఇంతకు ముందు వేల రూపాయలు డిపాజిట్లు చేసి పేదలను వంచించేలా జగన్‌ప్రభుత్వం అప్పట్లో టిడ్కో ఇళ్ళు ఇవ్వం. జగనన్న కాలనీలో స్థలం మాత్ర మే ఇస్తామని ఆశ చూపించి వందలాది మంది పేదలను దారి మళ్ళించారు. టిడ్కో ఇళ్ళ పంపిణీ వ్యవహారం పట్టణ ప్రాంతాల్లో తేలిగ్గా జరిగే వ్యవహారం కానేకాదు. ఆయా మునిసిపాలిటీల్లో టిడ్కో ఇళ్ళ నిమిత్తం దాదాపు ఏడేళ్ల క్రితం వేల రూపాయలు డిపాజిట్ చేసిన పేదల సొమ్ముకు గత ప్రభుత్వం బదులు ఇవ్వలేదు. జగనన్న కాలనీల్లో గాలికి వదిలేసిన నిర్మాణాలు, ఇంకోవైపు పేదల నుంచి మహిళా గ్రూపుల ద్వారా ఒక్కో ఇంటికి రూ.30 వేలు డిపాజిట్‌గా స్వీకరించారు. కాని ఏ ఒక్కరికి ఇంటి నిర్మాణం చేయనే లేదు. ఇప్పుడు వారంతా కొత్త కూటమి ప్రభుత్వం పైనే ఆశలు పెంచుకున్నారు.
- ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికల సందర్భంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌ను ప్రకటించారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లతో సహా అనేక పథకాలను అచ్చొచ్చేలా కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ప్రకటించారు. ప్రభుత్వ విధానం ప్రకటించగానే మంత్రివర్గం ఆమోదించిన వెనువెంటనే సూపర్‌సిక్స్ పథకాలకు జీవం రానుంది. ఇంకోవైపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు, ఆ తర్వాత చెత్తపన్ను తొలగింపు వంటి హామీలన్ని ఎప్పుడు అమలు కాబోతున్నాయంటూ అప్పుడే జనంలో ఉత్కంఠ. ఇంకోవైపు తమకు నిరుద్యోగ భృతి కల్పించే విషయంలోనూ ఉద్యోగ కల్పన చేసే విషయంలోనూ ప్రభుత్వం మాట నిలుపుకుంటుందా? లేదా? అన్నదే నిరుద్యోగుల్లో ఆదుర్దా . ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీవిద్య, రోడ్ల మరమ్మతులు పాలనలో ప్రక్షాళన ఈ తరహా అన్నింటిపైనా సామాన్య ప్రజల్లోనూ కోటి ఆశలు. అందుకనే కొత్త ప్రభుత్వం ముందు పెనుసవాళ్ళే ఉన్నాయి. వీటన్నింటికి తోడు వైసీపీ హయాంలో ప్రజల మీద పెట్టిన అక్రమ కేసులు ఇంకో సవాల్.

చంద్రన్నపై అభిమానం.. టీ&కాఫీ ఫ్రీ..!

బుట్టాయగూడెం : చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జంగారెడ్డిగూడెంకు చెందిన ఆయన వీరాభిమాని కనక నాగ శివాని టీ స్టాల్ యజమాని ఎం.రాజు బుధవారం ఉదయం 4 గంటల నుంచి 10 గంటల వరకు కష్టమర్లకు ఉచితంగా టీ&కాఫీని అందిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు కాలేజి రోడ్‌లోని షాపు వద్ద మంగళవారం ఫ్లెక్సీని ఏర్పాటు చేసి చంద్రబాబుపైన ఉన్న తనకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.




స్టూడెంట్ కిట్‌ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

సమగ్ర శిక్ష ఏపీసీ సోమశేఖర్

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలకు గురువారం నుంచి 'స్టూడెంట్ కిట్' లను పంపిణీ చేసేందుకు ఏర్పాటు పూర్తి చేసినట్టు సమగ్ర శిక్ష ఏపీసీ బి.సోమశేఖర్ వివరించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్ఏ ఏపీసీలు, డీఈవోలతో సమగ్రశిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు నిర్వహించిన వెబెక్స్‌లో స్టూడెంట్ కిట్ పేరిట పంపిణీ చేయనున్న విద్యా కానుక వస్తువుల సరఫరాపై సమీక్షించారు. ఏపీసీ సోమశేఖర్ మాట్లాడుతూ జిల్లాకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టులు పంపిణీ అయ్యాయని, వీటిని మండల పాయింట్ (ఎంఆర్‌సీ)ల నుంచి బుధవారం సీఆర్పీలు, ఐఈఆర్‌టీలు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల సాయం తీసుకుని ప్యాక్ చేయించడంతో పాటు స్కూల్ పాయింట్లకు చేర్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. రవాణా చార్జీలు, ప్యాకింగ్ చార్జీల నిమిత్తం బడ్జెట్ నిధులు మంజూరయ్యాయని, అప్రూవల్ నిమిత్తం కలెక్టర్ అనుమతి తీసుకుని నిధులను విడుదల చేస్తామన్నారు. డీఈవో అబ్రహం, సమగ్రశిక్ష సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

రేపు పాఠశాలల పునఃప్రారంభం

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం ఈ నెల 13న పునఃప్రారంభమవుతాయని డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు జిల్లాలోని డీవైఈవోలు, ఎంఈవోలు పాఠశాలల పునఃప్రారంభం విషయమై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



టీడీపీ కూటమి శ్రేణుల జోష్

చంద్రబాబు, మంత్రుల ప్రమాణస్వీకారానికి తరలివెళుతున్న నేతలు, కార్యకర్తలు

ఏలూరు టూటౌన్, జూన్ 11: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు తరలివెళ్లనున్నారు. జిల్లాలో కూడా అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాణస్వీకారం కార్యక్రమం తిలకించడానికి నగరంలోని ఇండోర్ స్టేడియం, పేరయ్య కోనేరు, రామకోటి ప్రాంగణంలో ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ ఇంజనీర్ కొండలరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించవచ్చున్నారు.

● పెదపాడు: మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లే ప్రజల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో తేజరతన్ తెలిపారు. వట్లూరులో జాతీయ రహదారి పక్కనున్న రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల వద్ద 600 మందికి ఉదయం అల్పాహారం, ఇతర ఏర్పాట్లు చేశామని, అలాగే అంబేడ్కర్ గురుకుల పాఠశాల, సేవా కళాశాలలో కూడా ఏర్పాట్లు చేశామన్నారు. మండల స్థాయి, సచివాలయ అధికారులకు రామచంద్ర కళాశాలలో అవగాహన మంగళవారం అవగాహన కల్పించారు.

కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలి

లింగపాలెం: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార మహోత్సవానికి కూటమి నాయకులు, కార్యకర్తలంతా కదిలి రావాలని, టీడీపీ మండల అధ్యక్షుడు గరిమెళ్ళ చలపతిరావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలంతా తరలిరావాలన్నారు. రాష్ట్రానికి మహర్దశ రాబోతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి సహకారంతో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటిస్థానంలో నిలపాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు ఎంతో విజ్ఞత గల నాయకుడు అని ఆయన అన్నారు. ఆయనతో పాటు పలువురు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏపీ సమగ్రాభివృద్ధి

కామవరపుకోట: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారధ్యంలో రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు సకాలంలో పూర్తి చేస్తారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు దిశలో ప్రభుత్వం పయనిస్తుందని చెప్పారు.

● ఏలూరు రూరల్: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంన్నాయుడిని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ మంగళవారం కలసి అభినందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో అచ్చెన్నాయుడు మరిన్ని పదవులు అధిరోహించాలని మురళీ ఆకాంక్షించారు.




టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి ఘంటా మురళి సత్కారం
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను కలసిన శ్యామ్ చంద్ర శేషు

లోకేశ్‌ను కలసిన శ్యామ్ చంద్రశేషు

బుట్టాయగూడెం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మంగళవారం ఉండవల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారన్నారు.



ఏలూరు ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ఆర్టీసీ ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఏలూరు కలెక్టరేట్, జూన్ 11: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ పేరుతో ఆర్టీసీ ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.సురేష్ అధ్యక్షతన మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ.ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో సమస్యలు ప్రస్తావిస్తే అది ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేస్తున్న సుందరయ్యను ఉద్దేశపూర్వకంగా యాజమాన్యం సస్పెండ్ చేసిందని విమర్శించారు. సస్పెన్షన్ రద్దుచేసి విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చలో ఏలూరు పిలుపునిస్తామని హెచ్చరించారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎస్ఎన్ రమేష్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి టీపీఆర్ దొర మాట్లాడుతూ ఏలూరు డీపీటీవో ఆర్టీసీ ఉద్యోగులు, నాయకులపై కక్షసాధింపు చర్యలు ఆపాలని, జిల్లాలో చిన్న కారణాలతో ఉద్యోగులను సస్పెన్షన్, రిమూవల్ చేస్తున్నారని, కక్ష సాధింపు చర్యలను ఆపాలని విజ్ఞప్తి చేశారు. సోమయ్య, గోపి, కె.శ్రీనివాస్, కె.విజయలక్ష్మి, అరుణకుమారి, వివిధ డిపోల ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చంటిని కలసి అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూటౌన్, జూన్ 11: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. బడేటి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయులు కలసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. రిటైర్‌మెంట్ వయస్సు 62సంవత్సరాలు ఉద్యోగాన్ని రెగ్యులర్ చేసే అంశంపై ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఇప్పటి వరకు రావల్సిన 12నెలల బకాయి జీతాల విడుదలకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎడ్వర్డ్, స్వామిదాసు, భూషణం, ఎండీ పాషా, ఎన్.శర్మ, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి కోసం ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

తాగునీరు సరఫరా చేయాలని ఆందోళన

టి.నరసాపురం, జూన్ 11: తిరుమలదేవిపేట కాలనీలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని గ్రామస్థులు జంగారెడ్డిగూడెం నుంచి చింతలపూడి రహదారిపై మంగళవారం ఆందోళన చేశారు. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. కాలనీవాసులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కుళాయిల ద్వారా బురద నీరు సరఫరా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామస్తులతో చర్చలు జరిపి ఆందోళన విరమింపజేశారు. బోరు నుంచి బురదనీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటామని, సమీప రైతు పొలంలోని బోరు నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

వసతిగృహాల్లో దోమలమందు పిచికారీ



బూసరాజుపల్లి గురుకులంలో దోమలమందు పిచికారీ

బుట్టాయగూడెం, జూన్ 11: మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో మొదటి విడత దోమల మందును పిచికారీ చేయిస్తున్నట్లు జిల్లా మలేరియా ఇన్‌చార్జి అధికారి డాక్టర్ జె.సురేష్ కుమార్ తెలిపారు. కేఆర్.పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లో దోమల మందును ముందుగా పిచికారీ చేయిస్తున్నామన్నారు. మంగళవారం బూసరాజుపల్లి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పిచికారీ చేయించామన్నారు. అనంతరం పిల్లల భోజనశాలను ఆయన పరిశీలించారు. సిబ్బందికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. విప్పలపాడు ఏకలవ్య రెసిడెన్సియల్ మోడల్ స్కూల్, వసతిగృహాల్లో విద్యార్థులకు మలేరియాపై అవగాహన కల్పించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ వి.పెద్దిరాజు, నందాపురం, అంతర్వేదిగూడెం పీహెచ్‌సీల సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ అద్దె సక్రమంగా చెల్లించండి



లీజు రెన్యువల్ పత్రాలు అందజేస్తున్న మేయర్

ఏలూరు టూటౌన్, జూన్ 11: నగర పాలక సంస్థ షాపుల అద్దె సక్రమంగా చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం షాపు లీజుదారులైన 20 మందికి మూడేళ్ల కాలానికి లీజు రెన్యువల్ చేశారు. నూర్జహాన్ మాట్లాడుతూ నగరంలో 25 మున్సిపల్ కాంప్లెక్స్‌లలో 657 షాపులు ఉన్నాయన్నారు. డీఈవో కార్యాలయం ఎదురుగా మున్సిపల్ షాపులకు అద్దె పెంచుతూ మూడేళ్లకు లీజు పొడిగించారు. ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ కమిషనర్ అనురాధ, ఆర్వోలు శోభా, మీనాక్షి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. పారిశుధ్య సిబ్బంది ఫాగింగ్ సరిగా చేయడం లేదని, దోమల బెడద ఎక్కువైందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చంద్రయ్య, ఎంహెచ్‌వో డాక్టర్ ఆర్.మాలతి, సెక్రటరీ దివ్యకుమారి, ఇన్‌చార్జి ఎంఈ కొండలరావు, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్.పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

అప్పనవీడు ఆలయంలో అన్న సమారాధన

పెదపాడు, జూన్ 11: అప్పనవీడు అభయాంజనేయస్వామి ఆలయం వద్ద దాతల సహకారంతో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 200 మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించినట్లు ఈవో కూచిపూడి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





పెదవేగి, భీమడోలు మండలం గుండుగొలను, లింగపాలెం మండలం కె.గోకవరం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీ

దోమల నిర్మూలనతో
సంపూర్ణ ఆరోగ్యం

గ్రామాల్లో మలేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీ

పెదవేగి, జూన్ 11: ఆరోగ్యాన్ని దెబ్బతీసే దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పెదవేగి పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జున్ అన్నారు. దోమలను నిర్మూలిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఆయన చెప్పారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం, ఆశా డేను పురస్కరించుకుని మంగళవారం దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ వర్షాకాలం జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. సహాయ మలేరియా అధికారి జే.గోవిందరావు మాట్లాడుతూ ప్రాణాంతక డెంగ్యూ, చికన్ గున్యా, మెదడువాపును వ్యాప్తి చేసే దోమలను నిర్మూలించాలన్నారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలు, డ్రమ్ములు, ప్లాస్టిక్ గ్లాసులు, నిరుపయోగంగా ఉండే టైర్లు వంటివాటిలో నీరు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వారానికోసారి పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ మాధవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు రమేష్, యామిని, సుజాత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

● భీమడోలు: గుండుగొలను పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మలేరియాపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. వైద్యురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యసేవల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమలతో డెంగీ, మలేరియా వస్తాయని, ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వ ప్రాంతాల్లో దోమలు పెరుగుతాయన్నారు. చలి జ్వరం, వణుకు, చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటే చికిత్స చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌వీ మల్లేశ్వరి, ఎంపీహెచ్ఎస్ రామకృష్ణ, నవీన్, హెల్త్ అసిస్టెంట్లు మురళీ, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

● లింగపాలెం: మలేరియా నిర్మూలన అందరి బాధ్యతని, మలేరియా నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కె.గోకవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.కృష్ణకిషోర్ అన్నారు. కె.గోకవరం పీహెచ్‌సీలో మలేరియా నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమలు కుట్టడం ద్వారా వచ్చే వ్యాధులపై డాక్టర్ కృష్ణకిషోర్ అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు దోమల వలన వ్యాప్తి చెందే వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఇళ్లలో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకునేలా చూడాలని వారికి తెలిపారు. యూనిట్ అధికారి ఎన్ఏ.ప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారి ఎస్‌కే.అబ్రార్ హుస్సేన్, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమా మహేశ్వరరావు, రాణి, శేఖర్, విష్ణుమూర్తి, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బీజేపీ నేతకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

కూటమి విజయంపై ఎమ్మార్పీఎస్ హర్షం

లింగపాలెం, జూన్ 11: రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించడం సంతోషకరమని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు అన్నారు. మఠంగూడెంలో బీజేపీ నియోజకవర్గ పరిశీలకుడు రాయంకుల చక్రధరరావు నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి పదవి చేపట్టడం ఎంతో గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో కూటమి అత్యధిక స్థానాలు గెలుపొందడం రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి నాయకులతో కలసి అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. కార్యక్రమంలో జాస్తి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు కుర్రా సుబ్రహ్మణ్యేశ్వరప్రసాద్, శ్రీను, మురళీమోహన్, నాగ రాజేంద్ర, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో 117 రద్దు చేయాలి : ఏపీటీఎఫ్

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11: ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన జీవో 117 రద్దుచేసి విద్యావ్యవస్థను కాపాడాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీఏ.సాల్మన్‌రాజు డిమాండ్ చేశారు. ఏలూరులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం జరిగిన సంఘ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని, బోధన మాతృభాషలోనే జరగాలని కోరారు. హైస్కూల్‌లో 6నుంచి 10వ తరగతి వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో బోధన కొనసాగించాలన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిదొర మాట్లాడుతూ ప్రతీ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని, ఆన్‌లైన్ కార్యక్రమాల నుంచి టీచర్లకు విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. హైస్కూళ్లలో బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు సోమేశ్వరశాస్త్రి, నరసింహరాజు, ప్రకాష్, రమాదేవి, రంగావలి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై తనిఖీలు



ఆటో ప్రయాణికులను ప్రశ్నిస్తున్న పోలీసులు

ఏలూరు క్రైం, జూన్ 11: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా జిల్లాలో రాత్రివేళ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లాలోని రాష్ట్ర, జాతీయ, ఇతర రహదారులపై సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకూ గస్తీ నిర్వహించి వాహనాల తనిఖీ చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లకు ఫేస్‌వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రధాన కూడళ్లలో విస్తృతంగా పోలీసులు తనిఖీలు కొనసాగిస్తున్నారు. మంగళవారం రాత్రి కూడా తనిఖీలను చేపట్టారు. జిల్లాలో సారా, మద్యం అక్రమ రవాణా జరుగకుండా అరికట్టేందుకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సరిహద్దు ప్రాంతాల్లో కూడా ఈ తనిఖీలు నిర్వహించారు. ఏటీఎం, దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద అప్రమత్తంగా గస్తీని పోలీసులు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నించారు. రాత్రివేళ లాడ్జీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో అనుమానాస్పదంగా ఉన్నవారిని గుర్తించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ఈ చర్యలను చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి తెలిపారు.



సంఘీభావం ప్రకటిస్తున్న టీడీపీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు

చింతమనేనికి మంత్రి పదవి ఇవ్వాలి

పెదవేగి, జూన్ 11: దెందులూరు ఎమ్మెల్యేగా మూడోసారి ఎన్నికైన చింతమనేని ప్రభాకర్‌కు మంత్రిపదవి ఇవ్వాలని టీడీపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా భారీ ఆధిక్యంతో గెలిచిన చింతమనేనికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని టీడీపీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు మంగళవారం టీడీపీ అధినేత చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఎంఆర్‌పీఎస్ నాయకుడు యర్రా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా ఉన్న చింతమనేని ప్రభాకర్ దెందులూరు అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నియోజకవర్గం అభివృద్ధితో పాటు టీడీపీ బలోపేతం, కార్యకర్తలకు అండగా ఉండే విధానాన్ని దృష్టిలో పెట్టుకుని, చింతమనేనికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్లా కొండలరావు, గుంజే శ్రీను, పిట్ల రామస్వామి, పిట్ల కొండలరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పీజీ సెట్‌కు 30మంది గైర్హాజరు

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11 : పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఏపీ పీజీసెట్ ప్రశాంతంగా ముగిసింది. ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రంలో 131మంది అభ్యర్థులు, సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూల్ పరీక్ష కేంద్రంలో 164మంది హాజరయ్యారు. మొత్తం 30మంది గైర్హాజరయ్యారు.

ఓపెన్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 32మంది గైర్హాజరు

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11: ఏపీ ఓపెన్ స్కూల్స్ దూరవిద్య సప్లిమెంటరీ పరీక్షల్లో మంగళవారం జరిగిన ఇంటర్ ఫిజిక్స్ ప్రాక్టికల్స్ పరీక్షకు జిల్లాలో 23మంది, కెమిస్ట్రీ ప్రాక్టికల్స్‌కు 23, బయోలాజికల్ సైన్స్ ప్రాక్టికల్స్‌కు 19మంది హాజరయ్యారని డీఈవో అబ్రహం తెలిపారు. మొత్తం 32మంది గైర్హాజరయ్యారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు నమోదుకాలేదన్నారు.

వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

భీమడోలు, జూన్ 11: మండలంలోని పూళ్ళ, ఎంఎంపురం గ్రామంలోపి పలు కుటుంబాలకు, వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు సుగుణాకర్, అరవాల శ్రీనివాసరావు, సత్యనారాయణ, గంగాధరరావు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

కైకరం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉంగుటూరు, జూన్ 11: కైకరం శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో చింతల శ్రీనివాస్, రాజరాజేశ్వరి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, చింతల శ్రీను దంపతుల సమక్షంలో అన్న సమారాధన నిర్వహించారు.

సీపీఎఫ్ ఫ్యాక్టరీ మూసివేత తగదు

గణపవరం, జూన్ 11: థాయ్‌లాండ్‌కు చెందిన సీపీఎఫ్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయంతో మూసివేసిన ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు, కార్మికులు డిమాండ్ చేశారు. గణపవరం తహ సీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ గణపవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి పెంటారావు మాట్లాడుతూ రొయ్యల మేతల తయారీ ఫ్యాక్టరీ వద్ద ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలన్నారు. సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



గవరవరం నుంచి మద్ది వరకు పాదయాత్ర చేస్తున్న వీర మహిళలు

గవరవరం నుంచి మద్ది క్షేత్రానికి పాదయాత్ర

కొయ్యలగూడెం, జూన్ 11: జనసేన పార్టీ విజయం సాధించడంతో మండలంలోని గవరవరం నుంచి మద్ది దేవస్థానం వరకు వీర మహిళలు పాదయాత్ర చేశారు. మంగళవారం ఉదయం 5గంటలకు బయల్దేరి మహిళలు పాదయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. జనసేన అధినేత, అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో తామంతా మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు. పాదయాత్రలో మహిళలతో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.



శ్రీవారి పాదుకా మండపం వద్ద చల్లచింతలపూడి కూటమి శ్రేణులు

శ్రీవారి క్షేత్రానికి పాదయాత్రగా కూటమి శ్రేణులు

ద్వారకాతిరుమల, జూన్ 11: దెందులూరు ఎమ్మెల్యేగా చింతమనేని ప్రభాకర్ విజయం సాధించడంతో చల్లచింతలపూడి కూటమి నేతలు, కార్యకర్తలు పాదయాత్రగా ద్వారకాతిరుమలకు చేరుకున్నారు. తొలుత వారంతా పాదుకామండపం వద్ద స్వామివారి పాదుకలకు పూజలు చేశారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

తెలంగాణ నుంచి కాలినడకన..

చాట్రాయి, జూన్ 11:తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన 15మంది భక్తులు కాలినడకన ద్వారకాతిరుమల శ్రీవారి దర్శనానికి వెళుతున్నారు. మంగళవారం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామం మీదుగా వారు కాలినడకన వెళ్ళారు.

బీజేపీ కార్యాలయంలో సంబరాలు



స్వీట్లు పంచుకుంటున్న బీజేపీ నాయకులు

భీమడోలు, జూన్ 11 : ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేయడంతో బీజేపీ మండల కార్యాలయంలో సంబరాలు చేశారు. ఉంగుటూరు నియోజకవర్గ కో కన్వీనర్ వెజ్జు ధర్మారావు పాల్గొన్నారు. మోదీ దేశానికి చేయాల్సిన సేవలను కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌పటేల్, ఎస్టీ మోర్చ అధ్యక్షుడు మత్తి శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

లంకా సత్యనారాయణకు ఘన సత్కారం

ద్వారకాతిరుమల, జూన్ 11: గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించడంతో టీడీపీ మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణను గుండుగొలనుకుంట గ్రామస్థులు మంగళవారం సత్కరించారు. విభేదాలను చక్కదిద్ది ఎమ్మెల్యేగా మద్దిపాటి వెంకట్రాజుకు మంచి మెజారిటీ వచ్చేందుకు కృషి చేసిన ఆయన సేవలను పలువురు అభినందించారు. మారంపల్లిలో దుశ్శాలువను కప్పి శ్రీనివాసుని విగ్రహాన్ని బహుమతిగా అందించారు. కూటమి నేతలు మటపర్తి బద్రి, ఏపూరి కిషోర్, సాయి. దుర్గారావు, అంజిబాబు, పవన్, రమేష్, తదితరులున్నారు.

నూజివీడులో ఏఐటీయూసీ శిక్షణ తరగతులు

నూజివీడు, జూన్ 11: నూజివీడులో నిర్వహించే ఏఐటీయూసీ రాష్ట్ర శిక్షణ తరగతులను సంఘటిత, అసంఘటిత కార్మికుల విజయవంతం చేయాలని ఏఐటీ యూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య అన్నారు. ఆ యూని యన్ ముఖ్యనాయకుల సమావేశం నూజివీడు యూనియన్ ఆఫీసులో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ తరగ తుల్లో సంఘటిత, అసంఘటిత కార్మికుల ప్రధాన సమస్యలు చర్చిస్తామన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు, నూజివీడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నీరుగారిన లక్ష్యం

● నా భూమి - నా దేశం పేరిట మొక్కలు పెంచుదామని ప్రతిజ్ఞ ● అన్నీ పిచ్చి మొక్కలే!

పెదపాడు, జూన్ 11: స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన నేలను భావితరాలకు అందిద్దాం, పుడమితల్లిని కాపాడుదామంటూ ప్రజాధనం వేల రూపాయలు ఖర్చు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నాభూమి - నాదేశం పేరిట శిలాఫలకాలు ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలు పెంచి భావితరాలకు సారవంతమైన నేల అందించాలనేది లక్ష్యం. కానీ ఆ శిలఫకాల చుట్టూ ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి ప్రభుత్వ ధనం వృథా తప్ప ప్రయోజనం లేదు. మొక్కల సంరక్షణ బాధ్యతగా నిర్వహిద్దామని అధికారులు స్థానికులతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. కానీ మొక్కలు నాటడం, సంరక్షణ ఆచరణలో చూపలేదు. పలు గ్రామాల్లో శిలాఫలకం నాటిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా నాటిన మొక్కలు ఏమీ లేవు. అన్నీ పిచ్చి మొక్కలతో చిట్టడవిని తలపిస్తున్నాయి. మొక్కలు నాటడంలో అధికారులు విఫలం కావడంతో ప్రజాధనం వృథా కావడమే కాకుండా పర్యావరణానికి హాని కలిగే పరిస్థితులు నెలకొన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కలపర్రులో పిచ్చి మొక్కల నడుమ నాభూమి - నాదేశం శిలాఫలకం

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి మేనేజరు గారు ఇచ్చిన సంజాయిషీ ఏమనగా

ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, రాయన్నపాలెం, డోర్ నెం.1-65 కాపురస్తులు CHALAMALA SAI GIRISH S/o CHALAMALA VENKATESWARA RAO [illegible]

షెడ్యూల్

Eluru Dist., Vatluru SRO Pedapadu Mandalam, Kokkiripadu Panchayati, Vempadu Gramam in R.S.No.20/9A for an extent of A.C 0.20 Cents or 968 sq.yds of Vecant site is measured by.

East : Punta Road.
South : Land of Pamarthi Siromani.
West : Land of Pollagani Varalakshmi.
North : Land of Pilli Sudhakaramma.

N.V.B.L.అదారి, న్యాయవాది.
Cell: 94402 15126 జంగారెడ్డిగూడెం

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి మేనేజరు గారు ఇచ్చిన సంజాయిషీ ఏమనగా

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, కైకరం గ్రామ కాపురస్తులు YEGGINA SYAMALA W/o YEGGINA HEMA VIJAYA KUMAR మరియు YEGGINA HEMA VIJAYA KUMAR S/o SITA RAMARAO [illegible]

షెడ్యూల్

W.G.Dist., Unguturu Mandalam, Bhimadole SRO Kaikaram Gram Panchayat in R.S.No.456/8A Nearest D.No.7-42 for an extent of 188 sq.yds of RCC Roof Building is measured and bounded by.

East : Land of Ramalayam.
South : Joint Way.
West : Yeggina Subbarao and etc Land.
North : Joint Way.

N.V.B.L.అదారి, న్యాయవాది.
Cell: 94402 15126 జంగారెడ్డిగూడెం


సమావేశంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తదితరులు


ఆశీర్వదించు మామయ్య..




నమస్తే పిన్ని..


నారా లోకేశ్‌తో కరచాలనం చేస్తున్న ఉండి ఎమ్మెల్యే రఘురామ

కూటమి జోష్

విజయవాడలో ఎన్డీఏ కూటమి.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకుల శాసనసభా పక్ష సమావేశం మంగళవారం జరిగింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, నారా లోకేశ్‌తో పాటు కూటమి తరపున గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు.


లోకేశ్, నారాయణతో భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు..


నమస్కరిస్తున్న నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేశ్






లోకేశ్‌కు బొకే అందిస్తున్న చింతమనేని


లోకేశ్‌తో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల






ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



లోకేశ్‌తో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు.. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, నమస్కరిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు..సమావేశానికి వస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్



మధ్యంతర భృతి ప్రకటించాలి

» ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11:రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటవుతున్న ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, 12వ పీఆర్సీని నియమిం చడంతో పాటు, మధ్యంతరభృతి (ఐఆర్)ను ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏలూరులోని సంఘ జిల్లా కార్యాలయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా కార్య వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ-2008, 1998 ఎస్జీటీలను కనీస వేతనస్కేలు(ఎంటీఎస్)పై కాకుండా రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 11వ పీఆర్సీలో జరిగిన నష్టాన్ని భర్తీచేసి, ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. మున్సిపల్ టీచర్ల బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో యాప్‌ల నిర్వహణకు బోధనేతర సిబ్బందిని నియమిం చాలని, సీపీఎస్‌ను రద్దుచేయాలని కోరారు. సంఘ సీనియర్ నాయకులు డీ.వీ.ఏ.వీ. ప్రసాదరాజు, నారాయణ, ప్రకాశరావు, జిల్లా నాయకులు పవన్, రాము, వెంకటేశ్వరరావు, పలు మండలాల ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు రెవెన్యూ అధికారుల సమావేశం

ఏలూరు రూరల్, జూన్ 11 : ఇటీవల వాయిదాపడిన రెవెన్యూ అధికారుల రాష్ట్ర అత్యవసర సమావేశం ఈనెల 13న విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న జరగాల్సిన రాష్ట్ర సమావేశం ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు అకాలమరణం కారణంగా వాయిదా పడిందన్నారు. 12న నూతన ప్రభుత్వం ప్రమాణస్వీకారం కారణంగా 13న ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యాలయ బేరర్స్, రాష్ట్రకమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

రైళ్ల దారి మళ్లింపు

ఏలూరు క్రైం, జూన్ 11 : దక్షిణ మధ్య రైల్వే డివిజన్‌కు సంబంధించి ట్రాఫిక్ మెయింటినెన్సు దృష్ట్యా కొన్ని రైళ్లను రద్దు చేసి, మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నారు. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల మీదుగా నడిచే పలు రైళ్లు రాకుండా దారి మళ్లించారు. మన జిల్లాయే కాకుండా దువ్వాడ నుంచి చంద్రపూర్ వరకు కొన్ని రైళ్ల దారి మళ్లింపులో వెళ్తున్నాయి.

దారి మళ్లింపు రైళ్లు ఇలా..



- రైలు నంబరు 11019 ఛత్రపతి శివాజీ టెర్మినల్స్-భువనేశ్వర్ ఈనెల 26, జూలై 1, 3, 5, 6, 8, 10, 12, 13, 15, 17, 19, 20, 22, 24, 26, 27 తేదీలలో విజయవాడ నుంచి గుడివాడ భీమవరం టౌన్ నిడదవోలు టౌన్ మీదుగా వెళ్ళి పోతుంది. ఏలూరు, తాడేపల్లిగూడెంలలో ఈ రైళ్లు ఆగాల్సి ఉన్నా స్టాప్‌లు రద్దయ్యాయి.
- 13351 ధన్‌బాద్-అలెప్పా ఈనెల 24 నుంచి 28 వరకూ ఏలూరు, తాడేపల్లిగూడెంలలో స్టాప్‌లు రద్దయ్యాయి.
- 18111 టాటా-యశ్వంత్‌పూర్ ఈనెల 27, జూలై 4, 11, 18, 25 ఏలూరు స్టాప్ రద్దయింది.
- 12376 జాసిద్-తాంబ్రం ఈనెల 26, జూలై 3, 10, 17, 24 ఏలూరు స్టాప్ రద్దయింది.
- 22837 హట్యాయ్ - యర్నాకుళం జంక్షన్ ఈనెల 24, జూలై 1, 8, 15, 22 ఏలూరు స్టాప్ రద్దయింది.

నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు మూడో లైనుకు అసిఫాబాద్ రోడ్డు నుంచి రేచి రోడ్డు, ఖాజీపేట నుంచి బల్షత్ సెక్షన్ వరకూ సౌత్ సెంట్రల్ రైల్వే పనులను నిర్వర్తిస్తున్న నేపథ్యంలో విజయనగరం నుంచి దారి మళ్ళిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు రైళ్లు విశాఖపట్టణం, దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, వరంగల్, రామగుండం, మంచిర్యాల, సిర్‌పూర్, ఖాగజ్‌నగర్, బల్‌హర్షా, చంద్రపూర్ వరకూ స్టాప్‌లను రద్దు చేశారు.

- 20805 విశాఖపట్టణం-న్యూఢిల్లీ ఈనెల 26 నుంచి వచ్చే జూలై 5 వరకు
- 20806 న్యూఢిల్లీ-విశాఖపట్టణం ఈనెల 26 నుంచి వచ్చే జులై 5 వరకు
- 20803 విశాఖపట్టణం - గాంధీధామ్ ఈనెల 27, జులై 4 తేదీల్లో..
- 20804 గాంధీదామ్ - విశాఖపట్టణం ఈనెల 23, 30వ తేదీల్లో..
- 20819 పూరీ-వాకా ఈనెల 23, 30 తేదీల్లో..
- 20820 వాకా-పూరీ ఈనెల 26, జూలై 3 తేదీల్లో..
- 12803 విశాఖపట్టణం - నిజాముద్దీన్ ఈనెల 24, 28, జూలై 1, 5 తేదీల్లో..
- 10804 నిజాముద్దీన్ - విశాఖపట్టణం ఈనెల 23, 26, 30, జూలై 3వ తేదీల్లో..

శృంగవృక్షం విద్యార్థికి తెలంగాణ సీఎం అభినందన

» విద్యార్థులకు మొబైల్ ఆన్‌వీల్స్ ఉపయోగకరమని సీఎం ప్రశంస


ఎడొద్వాజా బస్సును ప్రారంభించిన తెలంగాణ సీఎంతో బృంద సభ్యులు

పాలకోడేరు, జూన్ 11: గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు మొబైల్ లాబ్ ఆన్‌వీల్స్ ద్వారా అందించే ఈ-పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాలకోడేరు మండలం శృంగవృక్షంకు చెందిన క్రొవ్విడి లక్ష్మీనారాయణ, దుర్గమ్మ మూడో కుమారుడైన మధులాష్‌బాబు ఆధ్వర్యంలో మొబైల్ లాబ్ ఆన్‌వీల్స్ ఎడొద్వాజా బస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సులో విద్యార్థులకు అవసరమైన పరికరాలను ఆయన మధులాష్‌బాబు ద్వారా అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ బస్సులో విద్యార్థులకు ఉపయో గపడే విధంగా రోబోటిక్స్, పలు రకాల డ్రోన్స్, కళ్లతో చూడలేని దృశ్యాలను చూపే పరికరాలు, 3డీ ప్రింటింగ్ ఇంటర్నెట్, మోనో టెక్నాలజీ తదితర పరికరాలను ఏర్పాటు చేశారు. ఎడొద్వాజాలో అమర్చబడిన ఈ-పరికరాలను ప్రతీ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన పరికరాలను అందించిన మధులాష్‌ను, బృంద సభ్యులను తెలంగాణ సీఎంతో పాటు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ఐఏఎస్ అధికారి దేవసేన తదితరులు అభినందించారు.

క్రైం కార్నర్


ప్రమాద దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

నూజివీడు టౌన్, జూన్ 11: కారు, బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన నూజివీడు మండలం మీర్జాపురంలో జరిగింది. ఎన్టీఆర్ జిల్లా పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన కొండేటి ఆదిశేషు (63), షైనం అశోక్ (34) ద్విచక్ర వాహనంపై నూజివీడు మండలం జంగంగూడెం గ్రామంలోని బంధువుల ఇంటి వద్ద అన్నప్రాసనకు హాజరై తిరిగి వెళుతుండగా మీర్జాపురం వద్ద వీరి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన వీరిద్దరూ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు నూజివీడు రూరల్ ఎస్సై మల్లికార్జునరెడ్డి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

ఉంగుటూరు, జూన్ 11 : మండలంలోని కైకరం గ్రామానికి చెందిన పోతురాజుల శిరీష(24) పురుగు మందు తాగి చికిత్సపొందుతూ ఆదివారం రాత్రి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. ఆమె మృతిపై తహసీల్దార్ సమక్షంలో మంగళవారం పంచనామా జరిపి పోస్టుమార్టం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆమె మృతదేహాన్ని అప్పగించారు దీనిపై చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.


దగ్ధమవుతున్న గడ్డివాము

మాధవరంలో గడ్డివాము దగ్ధం

తాడేపల్లిగూడెం రూరల్, జూన్ 11 :తాడేపల్లిగూడెం మండలం మాధవరానికి చెందిన గోపిశెట్టి దొరబాబుకు చెందిన గడ్డివాము సోమ వారం రాత్రి దగ్ధమైంది. పశు వుల కోసం మేటుగా వేసిన గడ్డివాము దగ్ధం కావడం వెనుక దుండగులు ఏమైనా అంటించారా అని అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించి రూ. నాలుగు లక్షల ఆస్తినష్టం ఉంటుందని అంచనా వేశారు.

ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు మంత్రి పదవిపై సంబరాలు

ముదినేపల్లి, జూన్ 11 : కేంద్ర మంత్రివర్గంలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు స్థానం దక్కటంపై మంగళవారం ఉప్పరగూడెంలో బీసీ సంక్షేమ సంఘం, టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, పెదగొన్నూరు మాజీ సర్పంచ్ శివప్రసాద్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తాండ్ర పాపారాయుడి విగ్రహం వద్ద రామ్మోహన్ నాయుడు చిత్రపటానికి పాలభిషేకం చేసి, కేక్ కట్ చేశారు.

ఆగస్టులో టీసీసీ పరీక్షలు

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11 : టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ, హ్యాండ్‌లూమ్, వీవింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలు ఆగస్టులో రాష్ట్రం లోని విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కడప, అనంతపురంలలో జరుగు తాయని డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్ఈ వెబ్‌సైట్ ద్వారా ఆయా కోర్సు ఇన్‌చార్జిలకు దరఖాస్తు చేసుకుని, పరీక్ష ఫీజుని చెల్లించి దరఖాస్తులను వెబ్‌సైట్‌లోనే అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుందన్నారు. వెబ్‌సైట్‌లో పేమెంట్ గేట్‌వే ద్వారా ఫీజుని జూలై ఒకటో తేదీలోగా చెల్లించాలని, అపరాధ రుసుం రూ.50ను కలిపి జూలై ఆరో తేదీలోపు చెల్లించేందుకు వెసులుబాటు ఉందన్నారు.


అట్టహాసంగా హనుమంతుని ఊరేగింపు జరుపుతున్న భక్తులు

పంచాశ్వాల రథంపై హనుమంతుడి ఊరేగింపు

ద్వారకాతిరుమల, జూన్ 11: హనుమజ్జయంతి ఉత్సవాల ముగింపు పురస్కరించుకుని శ్రీవారి క్షేత్రంలో ఆంజనేయుడి ఊరేగింపు అట్టహాసంగా జరిగింది. తూర్పువీధిలో కొలువైన ఆలయంలో ఈ ఉత్సవాలను నాయీబ్రాహ్మణులు ప్రతీఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఈక్రమంలో ఉత్సవాల ముగింపురోజైన మంగళవారం ఆంజనేయుడి విగ్రహాన్ని పంచాశ్వాలు ఉన్న రథంలో ఉంచి అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆ తరువాత మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి ముందు స్వామికి భక్తులు హారతులు పట్టారు.

రాజధాని నిర్మాణానికి విరాళం ప్రకటించిన వైష్ణవి



ముదినేపల్లి, జూన్ 11: ముదినేపల్లికి చెందిన వైద్య విద్యార్థిని, అమరావతి మాజీ బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి అమరావతి రాజధాని నిర్మాణానికి రూ. 25 లక్షలు విరాళంగా ప్రకటించారు. త్వరలో డీడీని చంద్రబాబుకు అందజేస్తామని వైష్ణవి తన తండ్రి డాక్టర్ మనోజ్‌తో కలసి మంగళవారం మీడియాకు వెల్లడించారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలుతున్న తెలుగు తమ్ముళ్లు

ముదినేపల్లి రూరల్, జూన్ 11: కేసరపల్లిలో బుధవారం సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో మండలం లోని పలు గ్రామాల నుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్ళడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రత్యేక వాహనాలను ఆయా గ్రామాల నాయకులు ఏర్పాటుచేసి కార్యకర్తలను తీసుకువెళ్ళడానికి సమాయత్తమయ్యారు. సింగరాయపాలెం గ్రామం నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా ర్యాలీగా వెళ్ళమన్నారు.

THE ANDHRA PETROCHEMICALS LIMITED

Regd Office : Venkatarayapuram, TANUKU - 534215, West Godavari District, Andhra Pradesh
Phone : 08819-224755, Fax : 08819 - 224168,
E-mail : investors@theandhrapetrochemicals.com
Website : www.theandhrapetrochemicals.com
CIN : L23209AP1984PLC004635

40వ సర్వ సభ్య సమావేశం నోటీసు,వాటా మార్పిడి పుస్తకాల మూసివేత మరియు ఈ-ఓటింగ్ కు సంబంధించిన సమాచారం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క **40వ వార్షిక సర్వ సభ్య సమావేశం శనివారం, 6 జూలై, 2024 మధ్యాహ్నం 3 గంటలకు** ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ కేంటీన్ బిల్డింగ్ పైన ఉన్న ఏ.ఎస్.ఎల్ మీటింగ్ హాల్ లో, ఎం.సి.ఏ మరియు సెబి జారీ చేసిన సర్క్యులర్ల ప్రకారం రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఉన్న సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా పంపిన వార్షిక సర్వ సభ్య సమావేశం నోటీసులో తెలియజేసిన విషయాల నిమిత్తము జరుగును. 40వ వార్షిక నివేదిక తో పాటు సర్వ సభ్య సమావేశం నోటీసు ను కంపెనీ వెబ్ సైట్ www.theandhrapetrochemicals.com లో మరియు ఈ-ఓటింగ్ ఏజెన్సీ అయిన CDSL వెబ్ సైట్ www.cdslindia.com లో అందుబాటులో ఉంచడమైనది.సభ్యులు క్రింద తెలిపిన విషయాలు గమనించగలరు.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 91 మరియు లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని 42వ రెగ్యులేషన్ ప్రకారము **సభ్యుల రిజిస్టర్ మరియు వాటా మార్పిడి పుస్తకాలు శనివారం, 29 జూన్, 2024 నుండి శనివారం 6 జూలై, 2024 వరకు (రెండు రోజులు కలుపుకొని)** వార్షిక సర్వ సభ్య సమావేశం నిమిత్తం **మూసివేయబడును.**

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ వాటాలపై 20% డివిడెండ్ (వాటా ఒక్కంటికి రూ.2/-ల చొప్పున) రికమెండ్ చేశారు. సర్వ సభ్య సమావేశంలో ఆమోదిస్తే, **29 జూన్, 2024** నాటికి సభ్యుల రిజిస్టర్లో నమోదైన భౌతిక రూపంలో వాటాలున్న వాటాదార్లందరికీ డివిడెండ్ చెల్లించబడుతుంది. డీమాట్ రూపంలో వాటాలున్న వాటాదార్లుకు డిపాజిటరీల నుండి **28 జూన్, 2024** నాటి సాయంత్రానికి ఇందు నిమిత్తం అందిన వివరాల ప్రకారం పైన తెలిపిన డివిడెండ్ చెల్లించబడుతుంది.

1.4.2020 నుండి వాటాదారుల డివిడెండ్ ఆదాయం పై వారు చెల్లించాల్సిన పన్ను తగ్గించుకొని మిగిలిన మొత్తాన్ని మాత్రమే కంపెనీలు చెల్లించాలి. కావున భౌతిక రూపంలో వాటాలు ఉన్న వాటాదారులు కంపెనీ/ RTA M/s X L Softech Systems Ltd తో, డీమాట్ రూపంలో వాటాలు ఉన్న వాటాదారులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)తో వారి రెసిడెన్షియల్ స్టేటస్, PAN కార్డు మరియు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కేటగిరి లను అప్ డేట్ చేసుకోవలసిందిగా కోరడమైనది. డివిడెండ్ మాండేట్ రిజిస్టర్ చేసుకోవడానికి, మరియు డివిడెండ్ ఆదాయంపై పన్ను తగ్గింపు నుండి మినహాయింపు పొందడానికి స్టాట్యుటరీ ఫారాలైన 15G/15H లను అప్ డేట్ చేసుకోవడానికి సంబంధించిన వివరాలు నోటీసులో తెలియజేయబడినవి. పైన పేర్కొన్న ఫారాలు సక్రమంగా పూర్తి చేయని యెడల, లేదా పూర్తి చేసిన ఫారాలను నిర్ణీత సమయంలోగా అందజేయని యెడల యధాతధంగా ఆదాయపు పన్ను తగ్గించిన తర్వాతే డివిడెండ్ చెల్లింపబడును.

వార్షిక సర్వ సభ్య సమావేశానికి హాజరై ఓటు వేసే ప్రతి సభ్యునికి తన బదులుగా హాజరై ఓటు వేయడానికి ప్రాక్సీని నియమించుకునే హక్కు ఉంది. మరియు అటువంటి ప్రాక్సీ కంపెనీలో సభ్యుడు కానవసరం లేదు. ఒక వ్యక్తి గరిష్ఠంగా కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతం మించకుండా వాటాలు గల 50 మంది సభ్యుల తరపున మాత్రమే ప్రాక్సీగా వ్యవహరించవచ్చు. కంపెనీ మొత్తం వాటా మూలధనములో 10 శాతానికి మించి వాటాలు కలిగిన వ్యక్తి ఒక్క వ్యక్తిని మాత్రమే ప్రాక్సీగా నియమించుకొవచ్చు. అయితే అటువంటి వ్యక్తి మరే ఇతర సభ్యుని తరపున ప్రాక్సీగా వ్యవహరించకూడదు. పూర్తి చేసి సంతకం చేసిన ప్రాక్సీ ఫారాన్ని సమావేశ ప్రారంభ సమయానికంటే 48 గంటల ముందు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద డిపాజిట్ చేయవలెను. కంపెనీలు మరియు సొసైటీలు మొదలగు వాటాదారులు సమర్పించే ఫారాలతో బాటు సంబంధిత తీర్మానము / అధికార నకలుని తప్పనిసరిగా జత చేయవలెను.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్ లోని 44వ రెగ్యులేషన్ ప్రకారము కంపెనీ సభ్యులకు సర్వ సభ్య సమావేశంలోని తీర్మానాల పై తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా రిమోట్ ఈ-ఓటింగు సౌకర్యం కల్పించడమైనది. అయితే రిమోట్ ఈ-ఓటింగులో పాల్గొనడం తప్పనిసరి కాదు. **రిమోట్ ఈ-ఓటింగ్ 2 జూలై, 2024 ఉదయం 9 గంటలకు ప్రారంభమై 5 జూలై, 2024 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. కటాఫ్ తేది** అయిన **28 జూన్ 2024** నాటికి సభ్యులకున్న ఈక్విటీ వాటాల ఆధారంగా వారి ఓటింగ్ హక్కులు పరిగణనలోకి తీసుకోవడం వలన ఆ నాటికి కంపెనీలో వాటాలున్న సభ్యులందరు వారి ఓటు హక్కును ఈ-ఓటింగ్ ద్వారా వినియోగించుకోవచ్చు.

సర్వ సభ్య సమావేశం నోటీసు పంపించడం పూర్తి అయిన తర్వాత సభ్యులై **కటాఫ్ తేది** అయిన **28 జూన్, 2024** నాటికీ ఈక్విటీ వాటాదారులుగా ఉన్న వారు ఈ-ఓటింగ్ సూచనలలో తెలియజేసిన విధంగా వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఎంటర్ చేయడం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఒకవేళ వారు ఈ-ఓటింగ్ కోసం CDSL / NSDL లో రిజిస్టరై ఉంటే వారు తమ ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. వారు తమ పాస్ వర్డ్‌ను మర్చిపోతే, www.evoting.cdslindia.comలో వున్న "Forgot User Details / Password" ఆప్షన్ ద్వారా వారు తమ పాస్‌వర్డ్‌ను మార్చుకోవచ్చు. సర్వ సభ్య సమావేశానికి హాజరైన సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోల్ / బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సౌకర్యం కల్పించబడును.

సర్వ సభ్య సమావేశపు నోటీసులో, కంపెనీ వెబ్‌సైట్ www.theandhrapetrochemicals.com లో మరియు CDSL వెబ్‌సైట్ www.evotingindia.comలో ఈ-ఓటు వేసే విధానం / సూచనలు తెలియచేయబడినవి. ఒక్కసారి సభ్యులు వారి ఓటు హక్కు పైన తెలిపిన విధంగా వినియోగించుకొంటే, సర్వ సభ్య సమావేశంలో ఆ ఓటును మార్చడం గాని లేదా పోల్ జరిగినప్పుడు ఓటు హక్కును మరలా వినియోగించడం గాని కుదరదు. కానీ ఆ సభ్యులు సమావేశానికి హాజరై అందులో జరిగే చర్చల్లో పాల్గొనవచ్చు.

ఈ-ఓటింగ్‌కు సంబంధించి పిర్యాదులు లేదా సందేహాలేమైనా ఉంటే శ్రీ జి. ఆదినారాయణ, ఛీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ & కంపెనీ సెక్రటరీ, గారిని ఫోన్ నెంబర్ : 08819-224755 లేదా ఇ-మెయిల్ investors@theandhrapetrochemicals.com ద్వారా సంప్రదించవచ్చు

బోర్డు ఉత్తర్వు ప్రకారం
ది ఆంధ్రా పెట్రోకెమికల్స్ లిమిటెడ్ తరపున
(పి. నరేంద్రనాథ్ చౌదరి)
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశము : వెంకటరాయపురం
తేది : 12.06.2024

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668

AJD:186701

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విచారించాలని పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా పంపించబడిన /క్లెయిమ్‌లకు, వ్యక్తిగత మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - పీడీటీ

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

కొత్త కూర్పు

నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. కొత్త మంత్రివర్గం 71 మందిలో ముప్పైమందికి కేబినెట్ హోదా లభించింది. ఐదుగురు స్వతంత్ర, ముప్పై ఆరుగురు సహాయ మంత్రులు ఉన్నారు. మిత్రపక్షాల కరుణాకటాక్షాల ఆధారంగా దేశాన్ని ఏలాల్సిన స్థితిలో ఉన్నప్పటికీ, నరేంద్రమోదీ ఈ మంత్రివర్గ కూర్పులో తనదే పైచేయి అనిపించుకున్నారని, ఊతమిస్తున్నవారి ఒత్తిళ్ళకు పెద్దగా లొంగలేదని కొందరి విశ్లేషణ. కొందరు పాతవారు పోయి, శాఖల్లోనూ మార్పుచేర్పులు ఉన్నా, అధికంగా గత మంత్రులే ఉన్నందున మార్పు ప్రభావవంతంగా అగుపించడం లేదు. సొంతబలం లేకున్నా కూడా, గతకాలపు కొనసాగింపుగానే కనిపించాలన్న ప్రత్యేక ప్రయత్నం ఈ మంత్రివర్గం కూర్పులో అత్యధికులకు కనిపిస్తున్నది.

ఆర్థికం, హోం, రక్షణ, విదేశీవ్యవహారాలు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, రైల్వేల వంటి కీలకమైన శాఖల్లో ఏ మార్పూలేదు. ఈ మారు కూడా మంత్రుల్లో ముస్లింలు లేరు. ఏడుగురు ఎస్సీలు, ముగ్గురు ఎస్టీలు, ఏడుగురు మహిళలకు మోదీ టీంలో చోటుదక్కింది. యూపీ నేర్పిన గుణపాఠం వల్ల కాబోలు, ఓబీసీల ప్రాతినిధ్యం కూడా గట్టిగానే ఉంది. పంజాబ్‌లో బలంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతోనూ, కేరళలో ఎల్డీఎఫ్‌తోనూ యుద్ధం కొనసాగించాలి కనుక, తమిళనాడులో ఎదురుదెబ్బ తిన్నా విస్తరణయత్నాలు ఆగకూడదు కనుక ఆ రాష్ట్రాలనుంచి ఓడినవారికి కూడా ప్రాతినిధ్యం లభించింది. ఖలిస్తానీ ఉగ్రవాదుల చేతిలో హతమైన కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనుమడు రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ద్వారా పంజాబ్‌లో ఎదగాలన్నది బీజేపీ ప్రయత్నం. ఒక్కసీటూ గెలవకపోయినా ఆప్, కాంగ్రెస్ తరువాత ఓట్లవాటాలో మూడోస్థానంలో ఉన్నందున బీజేపీ ఆశని కాదనలేం. కేరళలో ఒక్కసీటు గెలిచి ఖాతా తెరిచిన సంతోషంలో ఆ రాష్ట్రానికి రెండు పదవులు ఇచ్చినా, నటుడు సురేష్ గోపి అలగడం, రాజీపడటం తప్పలేదు. కేరళలో ఈ ఎన్నికల్లో బీజేపీ ఓట్లవాటా 17శాతం తాకి, 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలాన్ని ప్రదర్శించిన నేపథ్యంలో, జార్జి కురియన్ ఎంపిక క్రైస్తవులకు సానుకూల సంకేతం పంపేందుకు ఉపకరిస్తుంది. తమిళనాట వీరోచిత పోరాటం చేసిన ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు అన్నామలై కాక, గతకాలపు నేత లోగనాథన్ మురుగన్‌ను మంత్రిగా తీసుకోవడం వెనుక దళిత ఉపకుల రాజకీయం ఉన్నదని అంటారు. ఇప్పుడు అంతగా ఆదరించనప్పటికీ, రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రాల ప్రజల మనసులను గెలుచుకోవడానికి ఈ పందేరం ఉపకరిస్తుంది.

కొత్త మంత్రివర్గాన్ని యువతరం, అనుభవజ్ఞులతో ఎంతో చక్కగా గుదిగుచ్చామని ప్రధానమంత్రి చెప్పుకున్నారు. ఐదుగురు తెలుగువారికి కేంద్రంలో చోటు దక్కడం అటుంచితే, మిత్రపక్షాలకు మొత్తంగా పదకొండు, ఐదుపార్టీలకు ఒక్కటి చొప్పున పదవులు దక్కాయి. బిహార్‌లో ముగ్గురు మిత్రులకు నాలుగు పదవులు ఇచ్చినా, మహారాష్ట్రలో ఎన్సీపీని చీల్చి, అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలను తెచ్చిన అజిత్‌పవార్‌తో ఇక అవసరం తీరిపోయిందని బీజేపీ భావిస్తున్నట్టుగా చర్చ జరుగుతోంది. ఎన్సీపీ మినహా అన్ని మిత్రపక్షాలకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఇక, ఈ ఏడాది ఎన్నికలు ఉన్నందున మహారాష్ట్ర, హర్యానాలకు తగిన ప్రాతినిధ్యమే దక్కింది. ఖట్టర్‌ను తీసుకోవడం, మూడు పదవులు ఇవ్వడంలో హర్యానాను జారవిడుచుకోకూడదన్న ప్రయత్నం బలంగా కనిపిస్తున్నది. మహారాష్ట్ర కంటే, ఢిల్లీ పొరుగున ఉన్న హర్యానాలో ఓడిపోతే ఆ ప్రభావం నైతికంగా కేంద్రప్రభుత్వం మీద పనిచేస్తుంది.

గత ప్రభుత్వంలోని కీలకమైన మంత్రులను అదేశాఖలో కొనసాగించడం, నడ్డావంటివారిని కొత్తగా తేవడం వంటివి గమనించినప్పుడు మంత్రివర్గ కూర్పులో బీజేపీ ముద్ర విశేషంగా కనిపిస్తుంది. మిత్రపక్షాల అవసరం ఎంత ఉన్నప్పటికీ, వారిని కొంతమేరకే సంతృప్తిపరచి తనదే పైచేయి అనిపించుకుంది. కేబినెట్ మంత్రుల్లో పాతికమంది బీజేపీవారే అయినప్పటికీ, మిత్రపక్షాల ప్రాతినిధ్యం ఈ దేశ వైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. దేశంలోని వేర్వేరు ప్రాంతాలనుంచి వచ్చినవారు మంత్రివర్గం పనితీరు మరింత మెరుగుపడేందుకు ఉపకరిస్తారు. భవిష్యత్తులో మంత్రివర్గాన్ని విస్తరించుకొనే వెసులుబాటు ఇంకా మిగిలివున్నందున, రాజకీయంగానో, సామాజిక కారణాలరీత్యానో స్వపక్షంనుంచో, మిత్రపక్షాలనుంచో మరికొందరికి చోటుకల్పించే అవకాశాలైతే లేకపోలేదు. అప్పుడు మరిన్ని వింతలూ విశేషాలు చూడవచ్చు.

నెహ్రూ హయాం నుండి ఇప్పటి వరకు విదేశాంగ విధానం అనేది పూర్తిగా కేంద్ర అంశం, అందులో రాష్ట్రాల ప్రమేయం ఉండదు. విదేశీ పర్యటనలు, ప్రముఖులతో సమావేశాలు, పెట్టుబడులు వగైరా అన్నీ విదేశాంగ మంత్రిత్వ శాఖే నిర్ణయిస్తుంది. కానీ దీనికి మినహాయింపుగా స్వాతంత్ర్య భారతంలో ప్రప్రథమంగా నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలతో, ప్రతినిధి బృందాలతో, పెట్టుబడులు తెస్తూ కొత్త ఒరవడిని నెలకొల్పారు.

రాష్ట్రాన్ని గ్లోబల్ ఎకానమీలో నిలిపిన నిపుణుడు

విశ్వసనీయత, అంకితభావంతో పాటు దార్శనికత కలిగిన నాయకులు ప్రజా జీవన ప్రమాణాలలో పరివర్తన తీసుకురాగలుగుతారు కానీ వర్తమాన భారతవనిలో ఈ తరహా నాయకులు అరుదు. స్థానికాంశాలలో మాత్రమే నిమగ్నమై ఉండే రాష్ట్ర స్థాయి నాయకులే తప్ప దూరదృష్టితో, అంతర్జాతీయ దృక్పథంతో, విదేశాల సౌజన్యంతో తమ రాష్ట్రాల అభివృద్ధి గూర్చి ఆలోచించేవారు బహు అరుదు.

నెహ్రూ హయాం నుండి ఇప్పటి వరకు విదేశాంగ విధానం అనేది పూర్తిగా కేంద్ర అంశం, అందులో రాష్ట్రాల ప్రమేయం ఉండదు. విదేశీ పర్యటనలు, ప్రముఖులతో సమావేశాలు, పెట్టుబడులు వగైరా అన్నీ విదేశాంగ మంత్రిత్వ శాఖే నిర్ణయిస్తుంది. కానీ దీనికి మినహాయింపుగా స్వాతంత్ర్య భారతంలో ప్రప్రథమంగా నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలతో, ప్రతినిధి బృందాలతో, పెట్టుబడులు తెస్తూ కొత్త ఒరవడిని నెలకొల్పారు.

1990లో శస్త్రచికిత్స కోసం 59 రోజులపాటు అమెరికాకు వెళ్ళిన అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రపంచ బ్యాంకు నుంచి వరదల పునరావాస చర్యల కొరకు రూ.2800కోట్ల రుణాన్ని తీసుకురావడం గురించి, న్యూయార్క్ నుండి ఫాక్స్ ద్వారా జీవోలు జారీ చేయడాన్ని గురించి అప్పట్లో గొప్పగా చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ తర్వాత, కొన్నాళ్ళకు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు దేశ విదేశాంగ విధాన తీరులో సమూల మార్పును తీసుకోవచ్చారు. అప్పటి వరకు రాష్ట్రాలతో సంబంధం లేకుండా నడిచిన విదేశాంగ విధానంలో రాష్ట్రాలకు కూడా పాత్ర ఉండాలంటూ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన వాదనకు జాతి ప్రయోజనాల దృష్ట్యా అందరి నుంచి ఆమోదం లభించింది. ఇప్పుడు 25ఏళ్ళ తర్వాత ఆయన తనయుడు లోకేశ్ కూడా బలమైన రాష్ట్రాలు లేకుండా భారత వికాసం ఎలా అంటూ అడుగుతుండడం ముదావహం.

గల్ఫ్ లేఖ

చంద్రబాబు దార్శనికత గూర్చి ఇక్కడ ప్రస్తావించాలి. ఇప్పుడు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు నిత్య జీవితంలో ఒక భాగమే, కానీ రెండు దశాబ్దాల క్రితం అనేక వర్ధమాన దేశాలలో సైతం ఈ-కామర్స్ గురించి పెద్దగా తెలియని కాలంలో చంద్రబాబు నాయుడు దుబాయిలో ఈ-కామర్స్ కేంద్రంగా పురుడు పోసుకుంటున్న ఇంటర్నెట్ సిటీని పర్యటిస్తానని ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. అప్పట్లో దీనిపై ఇటు భారతీయ దౌత్యవేత్తలతో పాటు, అప్పటి దుబాయి యువరాజు, ప్రస్తుత రాజు అయిన షేక్ మోహమ్మద్ రాషేద్ అల్ మోఖ్తుం ఆశ్చర్యపోయారు. భవిష్యత్తు పట్ల ఇంత దార్శనికత కలిగిన ఈ భారతీయ నాయకుడు ఎవరా అని అరబ్బులు ఆసక్తిగా గమనించారు. అప్పటికి ఇంకా బాలుడిగా ఉన్న నారా లోకేశ్‌తో కలిసి ఆయన దుబాయిలోని ఇంటర్నెట్ సిటీని పర్యటించి దాని తీరుతెన్నులను పరిశీలించి సైబరాబాద్‌లోని హైటెక్ టవర్ల నిర్మాణంలో దానికి అనుగుణంగా కొన్ని సూచనలు చేసారు.



పెరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో విమానయాన రాకపోకలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని గ్రహించిన చంద్రబాబు నాయుడు శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టడమే గాక అందులో విమానాలను నడపడానికి ఎయిర్ లైన్స్ చుట్టు తిరిగారు. సంప్రదాయకంగా ఇరుదేశాల మధ్య జనవరిలో జరిగే ద్వైపాక్షిక విమానాల రాకపోకల ఒప్పందాలకు భిన్నంగా చంద్రబాబు నాయుడు ఏమిరేట్స్ ఎయిర్‌లైన్స్‌కు హైదరాబాద్‌లో ప్రత్యేక అనుమతి ఇప్పించారు. దాంతో 2001 జూలై 2న ప్రప్రథమ ఏమిరేట్స్ విమానం హైదరాబాద్‌లో దిగింది. అందులో దుబాయి నుంచి వచ్చిన ఏమిరేట్స్ ఎయిర్‌లైన్స్ అత్యున్నత అధికారి ఘయిత్ అల్ ఘయిత్ ఈ విమానం హైదరాబాద్‌కు రావడానికి కేవలం చంద్రబాబు నాయుడు కారణమని ప్రశంసించారు. ఈ విమానం ద్వారా దుబాయి మీదుగా అమెరికా, ఐరోపాలతో సహా ప్రపంచానికి హైదరాబాద్‌కు విమాన సౌకర్యం విరివిగా అందుబాటులో వచ్చింది.

ఆ తర్వాత వ్యూహాత్మకంగా హైదరాబాద్‌లో అమెరికన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజాలను ఆకర్షించిన చంద్రబాబు నగరంలో అమెరికా కాన్సులేటు నెలకొల్పడానికి నిర్విరామంగా చేసిన ప్రయత్నాలు చూసి సాక్షాత్తూ అమెరికా విదేశాంగ శాఖ సైతం నివ్వెరపోయింది. స్వాతంత్ర భారత చరిత్రలో అమెరికా ప్రప్రథమంగా నెలకొల్పిన కాన్సులేటు ఇదేనని అని చాలమందికి తెలియదు.

దశాబ్దకాలంగా కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమైన విదేశాంగ శాఖలోని 'లుక్ ఈస్ట్' విధానాన్ని చంద్రబాబు తన చేతల ద్వారా దేశానికి చూపించారు. చైనా, సింగపూర్, దక్షిణా కొరియాలతో వ్యూహాత్మక ఆర్థిక ప్రయోజనాలు సాధించారు.

2014లో జపాన్‌లో ఎన్నికలలో నిమగ్నమై ఉన్న ప్రధాని షింజో అబే, విశ్వఖ్యాత ఎలక్ట్రానిక్స్ సంస్థ పానసోనిక్ యాజమాన్యంతో సమావేశమవడానికి సందర్శిస్తానని చంద్రబాబు విజ్ఞప్తి చేయడంతో దౌత్యవేత్తలు ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేసారు. కానీ అవతలి వైపు నుండి వచ్చిన సానుకూలతతో వారిద్దరితో చంద్రబాబు నాయుడు మాట్లాడిన తీరు జపాన్‌లోని భారత రాయబారి దీపా వాధ్వాతో పాటు జపానీ పారిశ్రామికవేత్తలను అబ్బురపర్చింది. మైక్రోసాఫ్ట్ మొదలు కియా మోటర్స్ వరకు అనేక బహుళజాతి బ్రాండ్లను రాష్ట్రానికి తెచ్చిన తీరు దౌత్యవేత్తలకు సైతం మార్గదర్శకంగా నిలించింది.

అదే విధంగా, సాధారణంగా రాష్ట్రాల స్థాయి నాయకులను కలవని యూఏఈ అధ్యక్షుడు, అబుధాబి రాజు శేఖ్ మోహమ్మద్ బిన్ జాయద్ కూడ 2018లో చంద్రబాబుతో సమావేశమై తాను నవ్యాంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులు పెడుతానని చెప్పినా ఆ తర్వాత ప్రభుత్వ మార్పిడితో అడుగు ముందుకు పడలేదు.

ఆర్థిక ప్రయోజనాలే కాకుండ సగటు ప్రవాసీయుల సమస్యలపై కూడా ఆయన స్పందించారు. గల్ఫ్‌లో మృతదేహాల పెండింగ్ గూర్చి ఈ ప్రతినిధి 1995లో వ్రాసిన ఒక వ్యాసంపై అప్పుడే అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు స్పందించిన తీరు సౌత్ బ్లాక్‌లో కదలిక తీసుకువచ్చింది. ఈ రకమైన దార్శనికత, అంకితభావం కలిగిన చంద్రబాబు నాయుడి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ అభివృద్ధిబాటపై పయనిస్తుందని ఆశించవచ్చు.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

ఈ మార్పు ప్రజలు ఆశించిందేనా?



■ ఎ. కృష్ణారావు

ఇండియాగేట్

'ఒక అమ్మాయి తన తల్లిదండ్రుల వద్ద ఉన్నంత కాలం స్వేచ్ఛగా, పెద్దగా బరువు బాధ్యతలు లేకుండా ఉంటుంది. అయితే వివాహం చేసుకుని మరో ఇంట్లో అడుగు పెట్టాక అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఉండవలసి వస్తుంది. అన్నింటినీ ఆకళింపు చేసుకుని తన బాధ్యతలేమిటో అర్థం చేసుకోవల్సి ఉంటుంది. మన వెంకయ్యనాయుడు కూడా ఇప్పటి వరకూ పార్లమెంట్ సభ్యుడుగా, కేంద్రమంత్రిగా అనేక పదవులు నిర్వహించారు. ఉభయ సభల్లోనూ, ఇతర సమావేశాల్లోనూ అనర్గళంగా మాట్లాడారు. కాని ఇప్పుడు ఆయన ఉపరాష్ట్రపతి. అది ఒక రాజ్యాంగ హోదా. రాజ్యసభ చైర్మన్‌గా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. కనుక ఆయన కూడా పుట్టింటి నుంచి మెట్టినింటికి వచ్చినట్లు కొత్త పరిస్థితులకు అనుగుణంగా మారవలసి ఉంటుంది. అది ఆయనకు తెలుసు' అని 2017 ఆగస్టు మొదటి వారంలో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడును పార్టీ ఎంపీల సమావేశంలో అభినందిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నప్పుడు హాజరైనవారందరూ నవ్వుల వర్షం కురిపించారు. 'మోదీ ఎంత సహజమైన ఉదాహరణనిచ్చారు!' అని ఒకరిద్దరు వ్యాఖ్యానించారు.

2001 నుంచి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 2014 నుంచి ఇప్పటి వరకూ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ కూడా ఇప్పుడు ఒక కొత్త వాతావరణంలోకి అడుగుపెట్టారు. ఇప్పటి వరకూ ఆయన సారథ్యంలో బీజేపీ ఎన్నిసార్లు పోటీ చేసినా అన్నిసార్లు అత్యధిక మెజారిటీ సాధించింది. 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నా, 10 సంవత్సరాలు దేశ ప్రధానమంత్రిగా ఉన్నా ఎప్పుడూ ఇతర పార్టీల బలంపై ఆధారపడవలసిన అవసరం ఆయనకు రాలేదు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏకు పూర్తి మెజారిటీ వచ్చినా, ఆయన స్వంత పార్టీ బీజేపీకి పూర్తి సంఖ్యాబలం రాలేదు. ఎన్నికలకు ముందే ఒక కూటమిగా ఏర్పడిన ఎన్డీఏకు సారథిగా కూడా మోదీయే ఉన్నందువల్ల ఆయన నాయకత్వానికి వచ్చిన ఢోకా ఏమీ లేదు కాని ఒక రకంగా గత 23 సంవత్సరాల ఆయన అనుభవంతో పోలిస్తే ఇప్పుడు ఆయన నిర్వహించేది కొత్త సంసారమే అని చెప్పక తప్పదు. ఎందుకంటే గతంలో మోదీ ఎప్పుడూ సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వహించలేదు.

అయితే 1999–2004 మధ్య అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో బీజేపీ ఏర్పర్చిన సంకీర్ణ ప్రభుత్వానికీ, ఇప్పుడు మోదీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన సంకీర్ణ ప్రభుత్వానికీ కొన్ని పోలికలు ఉన్నాయి. నిజానికి అప్పుడు ఎన్డీఏ ఇప్పటి ఎన్డీఏ కంటే ఆరు సీట్లు ఎక్కువ సాధించింది. కాంగ్రెస్ ప్రధానుల తర్వాత అయిదేళ్లు పాలించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా గుర్తింపు పొందిన వాజపేయి సారథ్యంలో నాడు ఎన్డీఏకు 299 సీట్లు రాగా ఇప్పుడు మోదీ సారథ్యంలోని ఎన్డీఏకు 293 సీట్లు లభించాయి. నాడు కూడా కాంగ్రెస్ కేవలం 112 సీట్లతో చాలా బలహీనంగా ఉండేది. 1999లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల సంఖ్యాబలం 134 మాత్రమే. ఇప్పుడు 232 సీట్లు సాధించిన ఇండియా కూటమి కంటే ఈ బలం ఎంతో తక్కువ. బీజేపీకి రెండుసార్లు మెజారిటీ సాధించి పెట్టి పదేళ్లు ప్రభుత్వాన్ని తిరుగులేకుండా నిర్వహించిన మోదీ ఇప్పటికే చరిత్రలో నిలిచిపోయారు. అయితే ఒక సంకీర్ణ ప్రభుత్వానికి సారథిగా అయిదేళ్లు పాలనను నిర్వహించిన పీవీ, వాజపేయి, పదేళ్ల పాటు యూపీఏ ప్రభుత్వాన్ని నిర్వహించిన మన్మోహన్ సింగ్ కూడా చరిత్రలో నిలిచిపోయిన నాయకులే. జాతీయ స్థాయిలో మెజారిటీ సంఖ్యాబలంతో ప్రభుత్వాన్ని పదేళ్లు నిర్వహించిన వ్యక్తే సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వహించవలసి వచ్చిన ఉదంతాలు భారతదేశంలో లేవు. అయినప్పటికీ మోదీ ఈ బాధ్యతను అవలీలగా నిర్వహిస్తారన్న విషయంలో అనుమానాలు అక్కరలేదు. అందుకు అనేక కారణాలున్నాయి.

ఒకటి, ఎన్డీఏలో బీజేపీ ఇప్పుడు 240 సీట్లు సాధించిన బలమైన పక్షం. కేవలం 32 సీట్లు అదనంగా ఉంటే చాలు ఆయన మెజారిటీకీ ఢోకా ఉండదు. పైపెచ్చు వాజపేయి లాగా ఆయనకు ఎన్డీఏలో బలమైన మద్దతు ఉన్నది. అప్పుడు 29 సీట్లతో మెజారిటీ మిత్రపక్షంగా తెలుగుదేశం, ఆ తర్వాత 20 సీట్లతో జేడీ (యు), డీఎంకే వంటి ఇతర పార్టీలు మద్దతు నిచ్చినందువల్ల వాజపేయి అయిదేళ్లు తనదైన శైలిలో పాలనను నిర్వహించారు. ఇప్పుడు కూడా తెలుగుదేశం, జనతాదళ్ (యు)తో పాటు ఇతర పార్టీలు మోదీకి ఎన్నికల ముందే మద్దతు ప్రకటించి, బీజేపీతో పాటు మెజారిటీ సీట్లు గెలుచుకున్నాయి. అంతేకాక, ఇండియా కూటమికి 232 సీట్లు లభించినప్పటికీ అది పలు పార్టీల సముదాయం. అది ఏ కోశానా ఈ అయిదేళ్లలో మోదీ ప్రభుత్వానికి ఢోకా కల్పించే అవకాశాలు లేవు. ఒకసారి 145, రెండోసారి 206 సీట్లు సాధించిన కాంగ్రెసే పదేళ్ల పరిపాలన నిర్వహించగలిగినప్పుడు 240 సీట్లు సాధించిన మోదీ ఎందుకు సమర్థంగా పరిపాలన నిర్వహించలేరు?

అతి కష్టమ్మీద వంద సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ మరో 30, 40 సీట్లను అదనంగా సాధించి ఉంటే పరిస్థితులు వేరుగా ఉండేవి. కాని ప్రజలు భిన్నంగా తీర్పునిచ్చారు. ప్రతిపక్షాలను బలంగా ఏకం చేయగలిగిన జయప్రకాశ్ నారాయణ్, సూర్జిత్ వంటి నేతలు లేనందువల్ల అది కలిసికట్టుగా పోటీ చేయలేకపోయింది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించినప్పటికీ కాంగ్రెస్, ఇతర పక్షాలు సామాజిక సమీకరణలు తమకు అనుకూలంగా మారేందుకు గట్టిగానే కృషి చేశాయని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వందకు పైగా ఎంపీల్లో 37 మంది ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు కావడం గమనార్హం. వీరిలో అత్యధికులు 50 శాతం పైగా ఓట్లను సాధించారు. ఆశ్చర్యకరమేమంటే 5 జనరల్ సీట్లలో ఈ వర్గాలు గెలిచాయి. క్రమంగా కాంగ్రెస్ తన మూలాల్లోకి ప్రవేశిస్తున్న దనడానికి ఇది ఉదాహరణ. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో కేవలం అయిదు సీట్లు సాధించిన సమాజ్‌వాదీ పార్టీ ఈ సారి 37 సీట్లు సాధించడానికి ప్రధాన కారణం పెద్ద సంఖ్యలో దళితులు కూడా బీఎస్పీని వదిలి ఎస్పీ వైపు మొగ్గుచూపడం. యూపీలో ఇండియా కూటమికి యాదవ, ముస్లిం ఓట్లు సంఘటితం కావడం మాత్రమే కాక దళితులు కూడా అధిక సంఖ్యలో మద్దతునీయడం బీజేపీ విస్మరించదగిన పరిణామం కాదు. బీజేపీ గతంలో 224 సీట్లలో 50 శాతం పైగా ఓట్లను సాధిస్తే ఈ సారి కేవలం 156 సీట్లలోనే 50 శాతం పైగా ఓట్లు సాధించడం కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన విషయమే.



ఎన్డీయే భారతీయ ఆత్మ అని ప్రకటించిన మోదీ, జాతీయ ప్రయోజనాలతో ప్రాంతీయ ఆకాంక్షలు ముఖ్యమని చెప్పిన చంద్రబాబు అభివృద్ధి ఎజెండాలు పరస్పరం భిన్నమైనవి కావు. వారిద్దరి ఎజెండా ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న ఎజెండాకు భిన్నంగా ఏమీ లేదు. అందుకు ప్రత్యామ్నాయ ఎజెండా ఎక్కడా విజయవంతమైన దాఖలాలు లేవు. ప్రజల తీర్పుకు అనుగుణంగా వ్యవహరించడం మంచిదని గ్రహించినందువల్లనేమో ఎన్డీఏ నేతల మధ్య సఖ్యత చాలా సహజంగా కనిపిస్తోంది.

బిహార్‌లో నితీశ్, చిరాగ్ పశ్వాన్, జితన్ రాంమాంఝీ వంటి సామాజిక శక్తులు లేకపోతే ఇవాళ ఆ రాష్ట్రంలో ఎన్డీఏ మెజారిటీ సీట్లు సాధించగలిగేది కాదనేది స్పష్టం. బహుశా ఈ విషయం గమనించినందువల్లే మోదీ యూపీ, బిహార్‌కు కేంద్ర కేబినెట్‌లో అత్యధిక మంత్రి పదవులు కల్పించి ఉండవచ్చు.

అయితే కాంగ్రెస్ విజయంతో ఆ పార్టీ నేతలు ఉబ్బితబ్బిబ్బు కానక్కర్లేదు. 2019లో కంటే అది కేవలం రెండున్నరశాతం ఓట్లను అధికంగా సాధిస్తే, బీజేపీ ఒక శాతం కంటే తక్కువ ఓట్లను కోల్పోయింది. సామాజిక న్యాయ ఎజెండాతో ఎన్నికల్లో ప్రవేశించిన ఇండియా కూటమి ఈ ఎజెండాను అన్ని చోట్లా ప్రజల్లోకి తీసుకువెళ్లలేకపోయినందువల్ల అనుకున్న ఫలితాలను సాధించలేకపోయింది. తెలంగాణలాంటి చోట్ల బీజేపీ ఉధృతిని అరికట్టలేకపోయింది. దాదాపు 40 శాతం మేరకు దళితులు, ఆదివాసీలు ఉన్న ఒడిషాలో బిజూజనతాదళ్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని ఆదరిస్తున్న విషయం తెలిసినప్పటికీ కాంగ్రెస్ ప్రేక్షక పాత్ర పోషించింది. 35 శాతం దళితులు, ఆదివాసీలు ఉన్న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతున్నా, ఆపగలిగే నేతలు ఆ పార్టీలో లేరు. ఛింద్వారా వంటి కాంగ్రెస్ కంచుకోటలో కూడా బీజేపీ విజయం సాధించింది.

సామాజిక పరిస్థితులు పూర్తిగా పరిపక్వం కాకుండా సమాజంలో ఏ మార్పూ సంభవం కాదని. మార్పుకు దోహదం చేసే శక్తులు ఇంకా బలహీనంగా ఉన్నాయని ఈ ఎన్నికలు నిరూపించాయి. అందువల్లే బహుశా భారత ప్రజలు మోదీని పూర్తిగా తిరస్కరించాలని అనుకోలేదని రుజువయింది. మోదీ ఆకర్షణ, ఆయన భావజాలం, ఆయన హావభావాలు, విన్యాసాలు ఆయన పట్ల ప్రజల్లో పూర్తిగా వికర్షణ కల్పించలేకపోయాయి. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆయనకు కూడా ఒక సందేశాన్ని ఇచ్చాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ ప్రజాస్వామిక పోరు పూర్తిగా మోదీ పేరుపైనే జరిగినందువల్ల ఎన్నికల ఫలితాలు కూడా ప్రజలు మోదీని దృష్టిలో ఉంచుకున్నవే అని చెప్పక తప్పదు. ఆ విషయం గ్రహించినందువల్లే మోదీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచీ పూర్తిగా మారిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడానికి బదులు నేరుగా ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి తన నివాసంలోనూ, సెంట్రల్ హాలులోను చంద్రబాబు పక్కన కూర్చుని చెణుకులు విసురుతూ, నవ్వుతూ వ్యవహరించిన తీరు, మిత్రపక్షాల పట్ల ప్రదర్శించిన స్నేహశీలత విస్మరించదగిన దృశ్యాలు కావు. ఎన్డీయే భారతీయ ఆత్మ అని ప్రకటించిన మోదీ, జాతీయ ప్రయోజనాలతో ప్రాంతీయ ఆకాంక్షలు ముఖ్యమని చెప్పిన చంద్రబాబు అభివృద్ధి ఎజెండాలు పరస్పరం భిన్నమైనవి కావు. వారిద్దరి ఎజెండా ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న ఎజెండాకు భిన్నంగా ఏమీ లేదు. అందుకు ప్రత్యామ్నాయ ఎజెండా ఎక్కడా విజయవంతమైన దాఖలాలు లేవు. ప్రజల తీర్పుకు అనుగుణంగా వ్యవహరించడం మంచిదని గ్రహించినందువల్లనేమో ఎన్డీఏ నేతల మధ్య సఖ్యత చాలా సహజంగా కనిపిస్తోంది.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

తీర్పు 2024 – 2

బీజేపీ ఎలా ఓడిపోయింది?



■ యోగేంద్ర యాదవ్

భారతీయ జనతా పార్టీ ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో, పాలకపక్షంగా ఉన్న రాష్ట్రాలలో తీవ్ర నష్టాలను చవిచూసింది. పాలకపక్షాలుగా ఉన్న ప్రత్యర్థి పార్టీలను సవాల్ చేసిన రాష్ట్రాలలో గణనీయమైన లబ్ధి పొందింది. వెన్వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో, కాంగ్రెస్‌కు పట్టిన గతి తనకు పట్టకుండా ఉండేందుకు దోహదం చేసే మార్గాలను బీజేపీ కనుగొనవలసి ఉన్నది. పైగా నరేంద్ర మోదీ ప్రజాకర్షణ శక్తి క్షీణించిపోతున్న తరుణమిది. తిరుగులేని భవిష్యత్తును నిర్మించుకునే విషయంలో బీజేపీకి ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు అంతగా నమ్మకాన్ని, భరోసాను ఇవ్వలేవు.



ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పాలక పక్షం భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా వచ్చిన ప్రజా తీర్పుగా అర్థం చేసుకోవడం సబబేనా? సబబేనని మాలో ఒకరు (యోగేంద్ర యాదవ్) గట్టిగా వాదించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యా బలం ఎన్డీఏకు సమకూరింది. అయితే బీజేపీ తన మెజారిటీని కోల్పోవడమే కాదు, ప్రజామోదాన్ని పొందడంలో కూడా విఫలమయింది. ప్రత్యర్థి పక్షం ఏదీ తన దరి దాపుల్లోకి రాని రీతిలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. అయితే 400కి పైగా సీట్లను గెలవాలని, 50 శాతానికి పైగా ఓట్లను కైవసం చేసుకోవాలని స్వయంగా నిర్దేశించుకున్న లక్ష్యాల వెలుగులో బీజేపీ సంఖ్యా బలాన్ని పరిశీలించవలసి వున్నది. అంతకంటే ముఖ్యంగా ఎన్నికల ఫలితాలను వాటి రాజకీయ సందర్భంలో చూడవలసి ఉంది. ఈ సార్వత్రిక ఎన్నికలలో ధన బలం, మీడియా మద్దతు, ప్రభుత్వ యంత్రాంగం, మరీ ముఖ్యంగా ఎన్నికల సంఘం మొదలైనవన్నీ ప్రతిపక్షానికి వ్యతిరేకంగా ఉన్నాయన్న కఠోర వాస్తవం నేపథ్యంలో బీజేపీ జయాపజయాలను అంచనా వేయవలసి ఉంది.

ఈ అవగాహనకు ఒక సంభావ్య వ్యతిరేక వాదన బీజేపీ ఓట్ల వాటా కథ. పాలక పక్షం ఓట్ల వాటా 37.4 శాతం నుంచి 36.6 శాతానికి మాత్రమే పడిపోయింది. నిజానికి ఇది ఉపేక్షణీయమైనది. ఒడిషాలో బీజేపీ ఆశ్చర్యకరంగా జయపతాక నెగురవేసింది. కేరళలో పలు అవరోధాలను అధిగమించి తన ఉనికిని నెలకొల్పుకున్నది. ఆంధ్ర, పంజాబ్‌లలో తన ఉనికిని మెరుగుపరచుకున్నది. మొత్తం మీద దేశవ్యాప్తంగా తన ఉనికిని సుస్థిరపరచుకోవడంలో బీజేపీ పూర్తిగా సఫలమయింది అన్ని రాష్ట్రాలలోను రెండంకెల శాతంలో ఓట్ల వాటాను సాధించుకున్నది. ఈ వాస్తవాల ప్రాతిపదికన సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ విజయం సాధించిందని ఆ పార్టీ మద్దతుదారులు వాదిస్తున్నారు. స్వతంత్ర పరిశీలకులు వారితో ఏకీభవించడం లేదు.

రాష్ట్ర స్థాయి ఓట్ల వాటాలను నిశితంగా పరిశీలిస్తే పాలక పక్షాలు కొన్ని ప్రాంతాలలో ఓడిపోయి, మిగతా ప్రాంతాలలో లబ్ధి పొందిన కథ కాదని అర్థమవుతుంది. నిజానికి బీజేపీ పాలక పక్షంగా లేని ప్రతి చోటా ఓటర్లు అక్కడి పాలకపక్షానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో రెండు విభిన్న బీజేపీలు పోటీ చేశాయి. ఒకటి పాలకపక్ష బీజేపీ, రెండు ప్రతిపక్ష బీజేపీ. పాలకపక్ష బీజేపీ ఈ ఎన్నికలలో తీవ్రంగా నష్టపోగా సవాల్‌దార్ బీజేపీ గణనీయంగా లబ్ధి పొందింది. పాలకపక్షాలు, రాజకీయ ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా వేసిన ఓటుతో కొన్ని రాష్ట్రాలలో బీజేపీ బాగా లబ్ధి పొందింది. అయితే బీజేపీకి దక్కిన ఈ లబ్ధి జాతీయ స్థాయిలో ప్రజా తీర్పు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉందన్న వాస్తవాన్ని పాక్షికంగా కప్పిపుచ్చింది దీని వల్ల బీజేపీ దీర్ఘకాలిక లబ్ధి పొందే అవకాశం లేదు.

దేశ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల నియోజకవర్గాలలో (కచ్చితంగా చెప్పాలంటే 356 సీట్లు) బీజేపీ ప్రాబల్య రాజకీయ పక్షంగా ఉన్నది. రాష్ట్ర పాలక పక్షంగా లేని చోట్ల కూడా అది ఆధిపత్య పార్టీగా ఉన్నది. బీజేపీ ప్రాబల్య నియోజకవర్గాలు పశ్చిమాన మహారాష్ట్ర, గుజరాత్ నుంచి తూర్పున బిహార్, జార్ఖండ్ దాకా విస్తరించి వున్నాయి. బీజేపీ ప్రస్తుతం పాలకపక్షంగా లేని కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లు కూడా ఈ పరిధిలోకి వస్తాయి. ఈ రాష్ట్రాలలో తీవ్ర నష్టాలను చవిచూసింది. దాని రాజకీయ గుత్తాధిపత్యానికి తీవ్ర విఘాతమేర్పడింది. గత సార్వత్రిక ఎన్నికలలో గెలుచుకున్న 271 నియోజకవర్గాలలో 75ను ఈ సారి కోల్పోయింది అయితే మిగతా రాష్ట్రాలు, ప్రాంతాలలో (187 సీట్లు) బీజేపీ పాలక పక్షాల, రాజకీయ ఆధిపత్య వర్గాల వ్యతిరేక శక్తిగా ఎన్నికల గోదాలోకి దిగింది. అధికారంలో ఉన్న లేదా ప్రాబల్య రాజకీయ పక్షాలను సవాల్ చేసింది. ఒడిషాలో బిజూ జనతాదళ్, ఆంధ్రలో వైసీపీ, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని బీజేపీ సవాల్ చేసింది. ఇలా ఆయా రాష్ట్రాలలోని పాలక పక్షాలను సవాల్ చేయడం ద్వారా బీజేపీ లబ్ధి పొందింది. ఈ 187 సీట్లలో గతంలో గెలుచుకున్న వాటి కంటే ఈ సారి 12 సీట్లను అదనంగా కైవసం చేసుకున్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే బీజేపీకి 6 శాతం ఓట్లు పెరిగాయి. ఈ మొగ్గు జాతీయ స్థాయిలో ఓట్ల వాటా తగ్గుదలను 1 శాతం మేరకు నివారించింది.

బీజేపీ ఓట్ల వాటా పైకి కనిపించిన దాని కంటే అధ్వాన్నంగా ఉన్నది. 2019లోను, 2024లోను పోటీ చేసిన నియోజకవర్గాలు 399 ఉన్నాయి. వీటిలో 274 నియోజకవర్గాలలో ఓట్ల శాతం బాగా పడిపోయింది. మహారాష్ట్ర, రాజస్థాన్, బిహార్, జార్ఖండ్, హర్యానా, హిమాచల్, పంజాబ్, జమ్ము-కశ్మీర్‌లలో బీజేపీ పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలోను ఆ పార్టీ ఓట్ల వాటా తగ్గిపోయింది. యూపీలో రెండు స్థానాలలో మినహా మిగతా నియోజకవర్గాలు అన్నిటిలోను బీజేపీ ఓట్ల వాటా గణనీయంగా తగ్గింది 20 శాతానికి పైగా ఓట్లతో గెలిచిన స్థానాల సంఖ్య 151 నుంచి 77కి తగ్గిపోయింది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖీ పోటీ జరిగిన 215 స్థానాలలో బీజేపీకి పడిన ఓట్ల పెరుగుదలను చూద్దాం. గత సార్వత్రిక ఎన్నికలలో ఈ నియోజకవర్గాలలో 90 శాతానికి పైగా కైవసం చేసుకున్నది. ఈ సారి బీజేపీ 153 స్థానాలలో మాత్రమే విజయం సాధించింది. 62 స్థానాలను కాంగ్రెస్‌కు కోల్పోయింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఈ నియోజకవర్గాలలో బీజేపీ వ్యతిరేక ఓట్లు 5.5 శాతం పెరిగాయి. ఇది బీజేపీకి తీవ్ర పరాజయమని చెప్పక తప్పదు.

బీజేపీ పాలకపక్షంగా ఉన్న రాష్ట్రాలలో ఆ పార్టీ పోటీ చేసిన స్థానాలలో దానికి వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం గణనీయమైన స్థాయిలో ఉన్నది. ఈ నెగెటివ్ ఓటు రాజస్థాన్‌లో 12 శాతం, హర్యానాలో 12 శాతం, హిమాచల్‌లో 13 శాతం మేరకు ఉన్నది. ఇదే రాష్ట్రాలలో బీజేపీ గత అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందింది. అయితే ప్రస్తుత ఎన్నికలలో రాజస్థాన్, హర్యానాలలోని కొన్ని ప్రాంతాలలో బీజేపీ పట్ల తీవ్ర వ్యతిరేకత పెరిగిపోవడంతో ఆ పార్టీ గణనీయమైన సంఖ్యలో సీట్లను కోల్పోయింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తీవ్రంగా నష్టపోయింది ఈ రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం (6.8శాతం), దాని ఇరుగు పొరుగు రాష్ట్రాలలో నమోదైన బీజేపీ వ్యతిరేక ఓటుతో ఇంచుమించు సమరీతిలో ఉండడం గమనార్హం. బీజేపీ వ్యతిరేక ఓటు బిహార్‌లో 6.9 శాతం మేరకు, జార్ఖండ్‌లో అది 7 శాతం మేరకు ఉన్నది.

బీజేపీ ఓట్ల వాటాలో స్వల్పస్థాయి తగ్గుదల కర్ణాటక, అస్సోం, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకున్నది. ఈ అన్ని రాష్ట్రాలలో (కర్ణాటక మినహా) పాలకపక్షం తన సీట్లను చాలావరకు కాపాడుకోగలిగింది. కర్ణాటకలో బీజేపీ వ్యతిరేక ఓటు కొన్ని ప్రాంతాలలో మాత్రమే కేంద్రీకృతమైనప్పటికీ బీజేపీ చాలా సీట్లను కోల్పోయింది. పాలకపక్ష బీజేపీ నష్టపోని రాష్ట్రాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మాత్రమే. ఈ రాష్ట్రాలలో ప్రతిపక్షం బలహీనంగా ఉండంతో బీజేపీ లబ్ధి పొందింది. బీజేపీ ఓట్లను కొల్లగొట్టడంలో ప్రతిపక్షం పూర్తిగా విఫలమయింది.

బీజేపీ ప్రతిపక్ష పాత్ర నిర్వహించిన రాష్ట్రాలలో పాలకపక్షాల పట్ల వ్యతిరేకత జాతీయ పాలకపక్షానికి సానుకూలంగా పరిణమించింది. తెలంగాణలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కారణంగా బీజేపీ తన ఓట్ల వాటాను 15.7 శాతం మేరకు అదనంగా పెంచుకున్నది. ఒడిషాలో 7 శాతం అదనపు ఓట్ల పెరుగుదలతో అత్యధిక లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడంతో పాటు ఆ రాష్ట్రంలో అధికార పీఠాన్ని కూడా కైవసం చేసుకుంది. కేరళలో 3 శాతం అదనపు ఓట్ల పెరుగుదలతో ఆ రాష్ట్రంలో తన మొదటి లోక్‌సభా స్థానాన్ని బీజేపీ గెలుచుకున్నది. తమిళనాడు, పంజాబ్‌లలో ఒక కీలక భాగస్వామ్య పక్షాన్ని కోల్పోయిన కారణంగా ఆ మాజీ మిత్రపక్షానికి అనుకూలంగా ఉండే సామాజికవర్గాల మద్దతును బీజేపీ కోల్పోయింది. ఆ రాష్ట్రాలలో గతంలో కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేసిన కారణంగా బీజేపీ తన ఓట్ల వాటాను మొత్తంగా పెంచుకున్నప్పటికీ విడివిడి నియోజకవర్గాలలో దాని ఓట్ల వాటా స్వల్పంగా తగ్గిపోయింది. ఈ ధోరణికి పశ్చిమ బెంగాల్ ఒక మినహాయింపుగా కనిపిస్తున్నది. ఈ రాష్ట్రంలో పాలక తృణమూల్ కాంగ్రెస్‌ను బీజేపీ గట్టిగా ఎదుర్కొన్నది. అయితే ఓట్ల వాటాలో 1.3 శాతాన్ని కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాజయం నుంచి బీజేపీ ఇప్పటికీ కోలుకోలేదని ఆ ఓట్ల వాటా తగ్గుదల స్పష్టం చేసింది.

భారతీయ జనతా పార్టీ ప్రజామోదాన్ని పొందిందా అన్నది ఈ సార్వత్రిక ఎన్నికల అసలు ప్రశ్నగా చెప్పి తీరాలి. 400కు పైగా సీట్లను, 50 శాతానికి పైగా ఓట్లను గెలుచుకోవాలన్న లక్ష్యాన్ని బీజేపీ తనకుతాను నిర్దేశించుకున్నది. ఆ రికార్డు స్థాయి సీట్లు, ఓట్లు సాధిస్తాననే ఆత్మవిశ్వాసాన్ని ఆ పార్టీ పదేపదే వ్యక్తం చేసింది. ఎన్నికల షెడ్యూలును ప్రకటించక ముందే బీజేపీనే మళ్లీ విజేత అని సర్వత్రా భావించడం జరిగింది. ఆ పార్టీ శ్రేణులకైతే ఈ విషయంలో ఇసుమంత సందేహం కూడా లేదు. బీజేపీ ప్రత్యర్థి పక్షాల సంఖ్యా బలం గురించి ఎవరూ పట్టించుకోలేదు. బీజేపీ మిత్రపక్షాల సంఖ్యా బలంపై కూడా ఎవరూ శ్రద్ధ చూపలేదు మోదీ, ఆయన పార్టీ కేంద్రంగా జరిగిన అధికార క్రీడలో ఆ అంశాలన్నీ యాదృచ్ఛికమైనవేనని భావించడం జరిగింది.

బీజేపీ భవిష్యత్తుకు సంబంధించిన నిజమైన ప్రశ్న: పాలకపక్ష బీజేపీని ప్రతిపక్ష బీజేపీ ఎలా రక్షించగలుగుతుంది? బీజేపీ ఎదుగుదలకు ఆస్కారమున్న రాష్ట్రాలు ఇప్పుడు ఎన్నో లేవు. వివిధ రాష్ట్రాలలో పాలకపక్షాలను సవాల్ చేసిన రాజకీయ శక్తిగా బీజేపీకి సమకూరిన సానుకూలతలు సుదీర్ఘకాలం పాటు కొనసాగవు. ఇది స్పష్టం. వెన్వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో, కాంగ్రెస్‌కు పట్టిన గతి తనకు పట్టకుండా ఉండేందుకు దోహదం చేసే మార్గాలను పాలకపక్ష బీజేపీ కనుగొనవలసి ఉన్నది. పైగా నరేంద్ర మోదీ ప్రజాకర్షణ శక్తి క్షీణించిపోతున్న తరుణమిది. తిరుగులేని భవిష్యత్తును నిర్మించుకునే విషయంలో బీజేపీకి ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు అంతగా నమ్మకాన్ని, భరోసాను ఇవ్వలేవు.

(శ్రేయాస్ సర్దేశాయి, రాహుల్ శాస్త్రి సహకారంతో)

(ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రముఖ విశ్లేషకుడు, భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్రయాదవ్ అందిస్తున్న ఐదు వ్యాసాల పరంపరలో ఇది రెండవది)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా: ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్: editpage@andhrajyothy.com

వర్షాకాలం వేసుకునే రెయిన్ కోట్స్ ఆకర్షణీయమైన రంగుల్లో, అందమైన మోడళ్లలో తయారవుతున్నాయి. వేసుకునే దుస్తులకు తగ్గట్టు రకరకాల మోడల్స్‌లో దొరుకుతున్న రెయిన్ కోట్స్ మీద ఓ లుక్కేద్దామా?



సాధారణంగా రెయిన్ కోట్స్ పాలియెస్టర్, రెయాన్ మెటీరియల్స్‌తో తయారవుతూ ఉంటాయి. నైలాన్‌తో పోలిస్తే పాలియెస్టర్ మెటీరియల్ తడిని సమర్థంగా ఆపుతుంది. అలాగే రెయిన్‌కోట్స్ డిజైన్ ఆధారంగా వాటికి వేర్వేరు పేర్లు కూడా ఉన్నాయి.

పాంచో రెయిన్‌కోట్: ఈ రెయిన్‌కోట్ ప్లాస్టిక్‌తో తయారవుతుంది. తేలికగా ఉండే ఈ రెయిన్‌కోట్‌ను సునాయాసంగా మడత పెట్టేసి, వెంట తీసుకెళ్లిపోవచ్చు.

పాకెట్ రెయిన్‌కోట్: రెయిన్‌కోట్ కోసం ప్రత్యేకమైన సంచిని కేటాయించ లేనివాళ్లు, ఉపయోగించని సమయాల్లో దాన్ని భద్రంగా దాచాలనుకునేవాళ్లకు అనువైన రెయిన్ కోట్ ఇది. లైట్ వెయిట్, రీయూజబుల్ మెటీరియల్‌తో తయారయ్యే ఈ రెయిన్‌కోట్‌ను చిన్నపాటి పాచ్‌లో, లేదా జేబులో దాచేయవచ్చు.


వాటర్ ప్రూఫ్ రెయిన్‌కోట్: వాటర్‌ప్రూఫ్ రెయిన్‌కోట్స్, వాటర్ రిపెల్లెంట్ రెయిన్‌కోట్స్ కంటే మంచివి. వాటర్ రిపెల్లెంట్ రెయిన్ కోట్స్ తయారీలో నీటిని అంటుకోనివ్వకుండా చేసే రసాయనాలను ఉపయోగిస్తారు. కాబట్టి వాటర్ ప్రూఫ్ తరహా రెయిన్‌కోట్స్‌నే ఎంచుకోవాలి.

లవ్లీ రెయిన్‌కోట్స్

“ క్రీ.శ 1200వ శతాబ్దంలో అమేజాన్ ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా రెయిన్‌కోట్స్‌ను ఉపయోగించిన చారిత్రక ఆధారాలున్నాయి. పాలను పోలిన జిగట పదార్థంతో (రబ్బర్ చెట్ల జిగురు) అప్పట్లో రెయిన్‌కోట్లను తయారుచేసేవారు. యూరోపియన్లు, అన్వేషకులు, అమెరికాస్‌కు ప్రయాణించినప్పుడు, వాన నీళ్లకు తడిచిపోకుండా కాపాడే ఈ రెయిన్‌కోట్లను వాళ్లు కనుగొన్నారు. అమేజాన్ ప్రాంత ప్రజలు రబ్బరు పాలతో రెయిన్‌కోట్లను తయారుచేసుకున్న విధానాన్ని, యూరోపియన్లు, 1700 శతాబ్దంలో కనిపెట్టగలిగారు. అలా అప్పటి నుంచి మెరుగైన రెయిన్‌కోట్ల తయారీ పరిశోధనలు మొదలయ్యాయి. 1824లో, స్కాట్‌ల్యాండ్ కెమిస్ట్, మొట్టమొదటి ఆధునిక రెయిన్‌కోట్‌ను తయారుచేశాడు. దాని తయారీకి ఉపయోగించిన టార్పాలిన్ వస్త్రాన్ని, ఇండియన్ రబ్బర్ క్లాత్ అని అతను సంబోధించేవాడు. అలా అప్పటి నుంచి రెయిన్‌కోట్లు ఎన్నో మార్పులకు గురవుతూ, ఫ్యాషన్ ప్రపంచంలో సైతం ఉనికిని చాటుకోగలిగే స్థాయికి ఎదిగాయి.

మట్టి కోట మహారాణి

విన్నర్



రికార్డులు బద్దలు కొట్టడం ఆమెకు కొత్త కాదు.
పంథొమ్మిదేళ్ల వయసులోనే 'రొలాండ్ గారోస్'ను ముద్దాడింది.
దిగ్గజాలు తలపడే గ్రాండ్‌స్లామ్‌ల్లో విజయాలూ తక్కువేం లేవు.
నాలుగేళ్లలో ఐదు టైటిళ్లు సాధించింది.
ఇప్పుడు... వరుసగా మూడోసారి 'ఫ్రెంచ్ ఓపెన్' నెగ్గి...
మట్టి కోట మహారాణిగా పూలాభిషేకం అందుకొంటోంది.
పోలెండ్ టెన్నిస్ సంచలనం... ప్రపంచ నెంబర్ వన్...
23 ఏళ్ల ఇగా స్వియాటెక్ జైత్రయాత్ర ఇది...

రాకెట్ పట్టి... టెన్నిస్ కోర్టులో అడుగుపెట్టే ఎవరైనా కనే ఒకే ఒక్క కల... గ్రాండ్‌స్లామ్ టైటిల్. మహామహులు తలపడే ఈ మహాసంగ్రామంలో ప్రతి గెలుపు వెనుకా స్ఫూర్తి నింపే జీవిత కథలు ఎన్నో ఉంటాయి. అలుపెరుగని కృషి, పట్టుదల ఉంటాయి. అలాంటి ఒక కథే ఇగా స్వియాటెక్‌ది. పోలెండ్ దేశం వార్సాలో పుట్టింది. ఆమె తండ్రి టోమజ్ కూడా క్రీడాకారుడే. 1988 సియోల్ ఒలింపిక్స్‌లో జాతీయ రోయింగ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. తల్లి డొరోటా వైద్యురాలు. అక్క అగట డెంటిస్ట్. తన ఇద్దరు కూతుళ్లను క్రీడాకారులుగా చూడాలనేది టోమజ్ ఆకాంక్ష. దానికి తగినట్టుగానే అగట స్విమ్మింగ్ మొదలుపెట్టింది. కొన్ని కారణాలవల్ల కొన్నాళ్లకు టెన్నిస్‌ను ఎంచుకుంది. అక్కను చూసి స్వియాటెక్ టెన్నిస్ రాకెట్ పట్టుకుంది. ఎందుకంటే అక్కను ఓడించాలని. అయితే ఐటీఎఫ్ జూనియర్ సర్క్యూట్ వరకు పోటీపడిన అగట... గాయాల కారణంగా పదిహేనేళ్ల వయసులో ఆట నుంచి తప్పుకుంది. కానీ స్వియాటెక్ మాత్రం ఎన్ని అవరోధాలు ఎదురైనా పట్టిన రాకెట్ వదల్లేదు. దృఢ సంకల్పంతో ముందుకు సాగింది. పదమూడేళ్లకే ప్రొఫెషనల్ టెన్నిస్ అకాడమీకి వెళ్లి... కఠోర సాధన ప్రారంభించింది.

గెలుపు బాట...

2015 నుంచి ఐటీఎఫ్ జూనియర్ స్థాయిలో పోటీపడిన స్వియాటెక్... ఆ ఏడాది నాలుగు టైటిళ్లు గెలుచుకుంది. ఆ మరుసటి సంవత్సరం జూనియర్ గ్రాండ్‌స్లామ్‌లోకి అడుగుపెట్టి... 'ఫ్రెంచ్ ఓపెన్' డబుల్స్, సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్ వరకు వెళ్లింది. 2018లో కాటీ మెక్‌నలీతో కలిసి 'ఫ్రెంచ్ ఓపెన్' బాలికల డబుల్స్ టైటిల్ సాధించిన స్వియాటెక్... అదే ఏడాది 'వింబుల్డన్' గర్ల్స్ సింగిల్స్ విజేతగా నిలిచింది. అప్పటికి ఆమె కెరీర్‌లో అతిపెద్ద విజయం అది. ఇక నాటి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. ఆ విజయాలు ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో 'డబ్ల్యూటీఏ' (ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్) టూర్‌లో పాల్గొంది. పద్దెనిమిదేళ్ల వయసులో... గ్రాండ్‌స్లామ్స్‌లోకి ప్రవేశించింది. 'ఆస్ట్రేలియన్ ఓపెన్', 'ఫ్రెంచ్ ఓపెన్'లలో పోటీపడింది.

సంచలనాలకు చిరునామా...

సంచలనాలకు చిరునామా... స్వియాటెక్ కెరీర్. 2016 నుంచి 2018 వరకు రెండేళ్ల కాలంలో ఆడిన ఏడు ఐటీఎఫ్ సర్క్యూట్ ఫైనల్స్‌లో ఓటమి ఎరుగని క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఒక టోర్నీ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆమె కొట్టిన క్రాస్ కోర్ట్ ఫోర్‌హ్యాండ్ డ్రాప్ షాట్... 'డబ్ల్యూటీఏ షాట్ ఆఫ్ ద ఇయర్' (2019)గా ఎంపికైంది. తొలిసారి 'టాప్ 100'లో చోటు సంపాదించింది. అయితే ఆ తరువాత జరిగిన 'వింబుల్డన్', 'యూఎస్ ఓపెన్', కెనడియన్ ఓపెన్'లలో వరుస ఓటములు ఎదురయ్యాయి. కానీ ఆమె నిరాశ చెందలేదు. రెట్టించిన ఉత్సాహంతో... మరింత కఠోర సాధనతో... తిరిగి పుంజుకుంది. తనకంటే మెరుగైన సీడ్స్‌ను మట్టి కరిపిస్తూ... ప్రపంచ మహిళల ర్యాంకింగ్స్‌లో 'టాప్ 50'లోకి దూసుకుపోయింది. అదే సమయంలో కాలి గాయం ఆమెను కొన్నాళ్లు ఆటకు దూరం చేసింది.



హ్యాట్రిక్ కొట్టి...

పాదానికి శస్త్రచికిత్స తరువాత స్వియాటెక్ మళ్లీ కోర్టులోకి అడుగుపెట్టింది. 54వ ర్యాంకర్‌గా 2020 'ఫ్రెంచ్ ఓపెన్' బరిలోకి దిగిన ఆమె... సంచలన విజయాలు నమోదు చేసింది. 2019 రన్నరప్, ప్రపంచ 19వ ర్యాంకర్ మార్కెటా వోండ్రొసోవాను తొలి రౌండ్‌లో ఇంటికి పంపించిన స్వియాటెక్... నాలుగో రౌండ్‌లో టాప్‌సీడ్, టైటిల్ ఫేవరెట్ సిమోనా హలెప్‌కు షాకిచ్చింది. తద్వారా సిమోనా 17 వరుస విజయాల జైత్రయాత్రకు బ్రేక్ పడింది. అంతిమ పోరులో ప్రపంచ ఆరో ర్యాంకర్ సోఫియా కెనిన్‌ను ఓడించి తొలి గ్రాండ్‌స్లామ్ గెలిచిన పోలెండ్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. అంతేకాదు... 'ఫ్రెంచ్ ఓపెన్' సింగిల్స్ టైటిల్ సాధించిన పిన్న వయస్కురాలిగా రికార్డును తిరిగరాసింది. 2022 ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకం. ఆ ఏడాది రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్) ఆమె ఖాతాలో చేరాయి. మరుసటి సంవత్సరం కూడా 'ఫ్రెంచ్ ఓపెన్' సొంతం చేసుకున్న స్వియాటెక్... ఈసారి కూడా టైటిల్‌ను నిలబెట్టుకుంది. గతవారం ముగిసిన టోర్నీ ఫైనల్‌లో 6-2, 6-1తో పన్నెండో సీడ్ పౌలినీని చిత్తు చేసి, మట్టి కోటలో హ్యాట్రిక్ టైటిల్స్ సాధించింది. 'రొలాండ్ గారోస్'లో హెనిన్, మోనికా సెలెస్ తరువాత వరుసగా మూడు టైటిల్స్ గెలిచిన మూడో క్రీడాకారిణి స్వియాటెక్.

అంచనాలు పెరుగుతున్నాయి...

ఇప్పటి వరకు మొత్తం 22 సింగిల్స్ టైటిల్స్ సాధించిన స్వియాటెక్‌పై అంచనాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. 'గత ఏడాది దాదాపు ఆడిన అన్ని టోర్నీలు గెలవడంతో... ప్రతిసారీ అదే స్థాయిలో ఆడగలనని ప్రతిఒక్కరూ ఊహిస్తున్నారు. అది సాధ్యం కాదు. ఎందుకంటే ప్రొఫెషనల్ క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రతిభ గలవారే. అయితే ఎవరైతే ఒత్తిడి పరిస్థితులను తట్టుకొని మానసికంగా దృఢంగా ఉండగలరో వారే చాంపియన్లు అవుతారు' అంటున్న స్వియాటెక్ ఎక్కడికి వెళ్లినా ఒక స్పోర్ట్స్ సైకాలజిస్ట్‌ను వెంట తీసుకువెళుతుంది. మానసిక ఆరోగ్యానికి ఆమె అంతగా ప్రాధాన్యతనిస్తుంది. 'కెరీర్ ఆరంభం రోజులతో పోలిస్తే నా జీవితం సమూలంగా మారిపోయింది. అయినా ఇప్పటికీ నేను అదే మనిషిని. నాలో ఎలాంటి మార్పు రాలేదు. కారణం... మానసిక పరివర్తన. చిన్నప్పటి నుంచి నాతో సైకాలజిస్ట్ ఉంటున్నారు. తను నా క్లిష్ట పరిస్థితులు, అలాగే గెలుపు క్షణాలు దగ్గర నుంచి గమనిస్తుంటుంది. నాకేంకావాలో చెబుతుంది' అంటున్న ఈ పోలెండ్ స్టార్... అపజయాన్నే కాదు, విజయాన్ని ఎదుర్కోవడం కూడా అంత సులువు కాదని చెబుతోంది. ఎంత ఎదిగినా... ఇంటికి ఎన్ని గ్రాండ్‌స్లామ్ ట్రోఫీలు తీసుకెళ్లినా... స్వియాటెక్‌లో ఇసుమంతైనా గర్వం కనిపించదు. అదే ఆమె ప్రత్యేకత.

పుస్తకాలు అద్భుత నేస్తాలు...

“ నేను టెన్నిస్ కోర్టులో హోరాహోరీగా పోరాడతాను. దూకుడుగా ఆడతాను. ప్రతి పాయింట్‌నూ, దానికి ప్రేక్షకులు కొట్టే చప్పట్లను ఆస్వాదిస్తాను. కానీ కోర్టు బయటకు వెళితే నేను పూర్తి భిన్నమైన వ్యక్తిని. ప్రశాంతంగా గడపడానికి ఇష్టపడతాను. రణగొణ ధ్వనులు, జనసమర్థమైన ప్రదేశాలు నచ్చవు. ఒంటరిగా కూర్చొని 'నేషనల్ జియోగ్రఫిక్' చానల్ చూస్తుంటాను. పుస్తకాలు బాగా చదువుతాను. ఇవాళ ప్రతిఒక్కరూ సామాజిక మాధ్యమాల్లో గంటల తరబడి గడిపి, విలువైన సమయం వృథా చేస్తున్నారు. పుస్తక పఠనం మరిచిపోయారు. సామాజిక మాధ్యమాలే కాదు... ఖాళీ సమయంలో పుస్తకాలు కూడా అద్భుత నేస్తాలు. ”

ఆటకు ముందు సంగీతం...

మ్యాచ్‌కు ముందు ఇంపైన సంగీతం ఆస్వాదించడం స్వియాటెక్‌కు అలవాటు మాత్రమే కాదు... సెంటిమెంట్ కూడా. "గన్స్ ఎన్ రోజెస్, లెడ్ జెప్పెలిన్, జానిస్ జోప్లిన్, లెన్నీ క్రావిట్జ్ సంగీతం తరచూ వింటుంటాను. మొదట్లో మ్యాచ్‌లకు ముందు 'వెల్కమ్ టూ జంగిల్' పాప్ సాంగ్స్ వినేదాన్ని. ఎప్పుడూ ఒకే సంగీతం కాకుండా... ఎప్పటికప్పుడు మారుస్తుంటాను. లేకపోతే అది ఒక మూఢనమ్మకంలా మారిపోతుంది" అంటుంది స్వియాటెక్.

చాలామంది జీవితంలో చిన్న పరీక్షలు, ఇబ్బందులు వచ్చినా ఇట్టే డీలా పడిపోతారు. కొందరు మాత్రం ఎన్ని సమస్యలొచ్చినా ముందుకే అడుగులేస్తారు. అలాంటి కోవలోకే అంచల్ భటేజా చెందుతుంది. పదో తరగతి పరీక్షల ముందు కంటిచూపు కోల్పోయిన అంచల్ ఆ తర్వాత అచంచలమైన విశ్వాసంతో లాయరైంది. ఆమె ప్రస్థానమిదే..

స్ఫూర్తిదాయకం.. అంచల్ కథ



ఈ ప్రపంచాన్ని చూడటానికి కళ్లు కావాలి. కళ్లు లేకపోతే ప్రపంచమే లేదు. అంచల్ భటేజాకు కళ్ల జబ్బు ఉందని.. ఎప్పుడైనా కళ్లు కనిపించకుండా పోవచ్చనే విషయం తల్లితండ్రులకు ముందే తెలుసు. కానీ మంచి ఆహారం.. మందులు- ఇలా వీలైనన్ని శ్రద్ధలు తీసుకున్నారు. కానీ 10వ తరగతికి వచ్చేసరికి- అంచల్‌కు దృష్టి మందగించటం మొదలైంది. డాక్టర్ దగ్గరకు వెళ్లే చూపు కోల్పోయే సమయం వచ్చిందని చెప్పారు. 10వ తరగతి పరీక్షల ముందు అంచల్‌కు చూపు పూర్తిగా పోయింది. దానితో తన తరఫున పరీక్షలు రాయటానికి సహాయకులను పెట్టుకొని పదో తరగతి పాస్ అయింది. కాలేజీలో కూడా చేరింది. అంచల్‌కు అసలైన సవాలు అప్పుడు ఎదురయింది. సాధారణంగా విన్న విషయాల కన్నా చదివిన విషయాలను మన మెదడు గుర్తుపెట్టుకుంటుంది. అయితే చూపు లేనివారిలో గ్రహణ శక్తి బాగా పెరుగుతుంది. అంచల్ ఇలా తన సామర్థ్యాన్ని పెంచుకోవాలనుకుంది. చూపు లేని వారి కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిలో తయారుచేసిన పుస్తకాలు చదవటం ప్రారంభించింది. ప్రత్యేకమైన రీడింగ్ టూల్స్‌ను నేర్చుకొని ప్రాక్టీసు చేయటం మొదలుపెట్టింది. అందరూ అంచల్ ఏకాగ్రతను చూసి ఆశ్చర్యపోయేవారు. కళ్లు లేవు కాబట్టి పరీక్షలు రాయటానికి ఒక సహాయకుడిని ఇచ్చేవారు. అంచల్ వారి ద్వారా పరీక్షలు రాసేది. ఎంత ఏకాగ్రతతో పరీక్షలు రాసేదంటే- మిగిలిన వారి కన్నా ఆమె అరగంట ముందే సమాధానాలు రాసేది. ఇలాగే పోటీ పరీక్షలు కూడా రాయటం ప్రారంభించింది. కానీ ఆమెకు టెక్నాలజీని ఉపయోగించుకోవటం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు ఉంటాయనిపించింది. దీనితో అంధుల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన లాప్‌టాప్‌ను ఉపయోగించటం ప్రారంభించింది. ఈ సమయంలోనే అంచల్- కామన్ లా అడ్మిషన్ టెస్ట్(సీలాట్)ను రాసి బెంగుళూరులోని ప్రతిష్టాత్మకమైన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయూ)లో సీటు సంపాదించింది. ఈ యూనివర్సిటీలో సీటు సంపాదించిన తొలి అంధ విద్యార్థి అంచల్ కావటం ఒక విశేషం!

అదే ప్రారంభం...

లా కాలేజీలో సీటు సంపాదించటంతో అంచల్ ఆగిపోలేదు. ఆమె కథ అక్కడే మొదలయింది. లా చదువుతున్న సమయంలో తొలి ఏడాదే లాప్‌టాప్‌లో పరీక్షలు రాయటం ప్రారంభించింది. సాధారణంగా అంధ విద్యార్థులకు పరీక్షలు రాయటానికి ఒక అరగంట సమయం ఎక్కువగా ఇస్తారు. "కానీ నాకు ఎప్పుడూ ఆ అవసరం రాలేదు. మిగిలిన వారి కన్నా తక్కువ సమయంలోనే పరీక్షలు రాసేదాన్ని. లాప్‌టాప్‌ను సమర్థంగా వినియోగించుకోవటం వల్ల సమయం కలిసివచ్చేది" అంటారు అంచల్. చదువు పూర్తి కాగానే ఆమె ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ దగ్గర ఇంటర్న్ చేరింది. "నా ఇంటర్న్‌షిప్ పూర్తయిన వెంటనే చంద్రచూడ్ నాకో ఉత్తరం రాశారు. ఒక ఇంటర్న్‌గా నేను బ్రీఫ్‌లు రాయాల్సి ఉంటుంది. నేను తయారుచేసిన అలాంటి బ్రీఫ్‌లలో తనకు ఎటువంటి సమస్యలు రాలేదని ఆయన పేర్కొన్నారు.. నాకు అంత కన్నా పెద్ద ప్రశంస ఏముంటుంది" అంటారు అంచల్. ఇంటర్న్‌షిప్ తర్వాత అంచల్‌కు దేశంలోనే అత్యున్నత లా సంస్థలో ఉద్యోగమొచ్చింది. ఉద్యోగంలో చేరిన తర్వాత డిజిటల్ ప్రపంచంలో లభించే సమాచారం అంధులకు అందుబాటులో లేదనే విషయం అర్థమయింది. "ప్రతి రోజు కోర్టుకు అనేక పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. వీటి కోసం చాలా పరిశోధన చేయాల్సి ఉంటుంది. ఆ సమాచారమంతా డిజిటల్ ప్రపంచంలో ఉంటుంది. దానిని సేకరించాలంటే మొదట్లో చాలా కష్టంగా ఉండేది. ఎందుకంటే- చాలా వెబ్‌సైట్లు అంధులకు సహకరించే విధంగా ఉండవు..అందువల్ల మొదట్లో నేను ఇతరుల సాయం తీసుకొనేదాన్ని. ఆ తర్వాత నాకు ఆ అవసరం లేకుండా అయిపోయింది" అంటారు అంచల్. దీని కోసం తాను పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆమె గుర్తించింది. దీని కోసం ఆమె తన ప్రయత్నాలు ప్రారంభించింది. అంచల్ కథ- జీవితంలో ఎదురయ్యే కఠిన పరిస్థితులను తట్టుకొని కూడా ఎలా నిలబడవచ్చునటానికి ఒక పెద్ద ఉదాహరణ. మన చుట్టూ ఉన్న సమాజంలో కూడా అనేక మంది అంచల్‌లు ఉన్నారు. వారికి కొద్ది ఊతం ఇస్తే చాలు. తిరుగులేని శక్తిగా ఎదుగుతారు.



వ్యాధి నిరోధక శక్తినిచ్చే...

- విటమిన్లు, మినరల్స్ సపోటాలో పుష్కలం. ఓ రెండు సపోటాలు తింటే జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. దీనివల్ల పొట్ట సమస్యలు దరిచేరవు.
- ఈ పండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు పొటాషియం ఉండటం వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. గుండె సంబంధిత ఇబ్బందులు రాకుండా కాపాడుతుంది.
- ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సౌందర్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఎ- విటమిన్ వల్ల చర్మం మీద మృతకణాలు తొలగిపోయిన వెంటనే కొత్త కణాలు వస్తాయి.
- వంద గ్రాముల సపోటాలను తింటే అందులో 83 కేలరీలు అందుతాయి. ఇందువల్ల కడుపు నిండినట్లు ఉంటుంది. అనారోగ్యానికి గురిచేసే ఇతర ఆహారాన్ని తినాలనుకోరు. అందుకే బరువు తగ్గాలనుకునేవాళ్లకు సపోటా సపోర్టుగా పని చేస్తుంది. వారి మెనూలో సపోటాను చేర్చుకోవాల్సిందే.
- కాల్షియం, ఫాస్ఫరస్ వల్ల ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంతేనా జుట్టు ఆరోగ్యానికి మంచిది.
- ఇందులో చక్కెరశాతం ఉండటం వల్ల త్వరగా శక్తి వస్తుంది. ఈ చక్కెర శరీరానికి ఎలాంటి హాని చేయదు. ఇకపోతే ఎ, సి విటమిన్స్ వల్ల తెల్లరక్తకణాల వృద్ధికి దోహదపడతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.
- సపోటాలు తినటం వల్ల నిద్ర పడుతుంది. మెదడు మీద ప్రభావం చూపడటం వల్లనే నిద్రవస్తుంది. దీనివల్ల ఒత్తిడి తగ్గిపోతుంది.
- డయాబెటిక్ బారిన పడినవాళ్లు ఈ సపోటాను ఎంచక్కా తినొచ్చు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd.,Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Racharla Road, Alampuram, Tadepalligudem - 534 166, West Godavari District, Andhra Pradesh. Editor : K. Srinivas. Phone No: 08818 - 280013.RNI No:APTEL/2003/09832. Managing Director : Vemuri Radhakrishna. Founder : K.L.N. Prasad.



ఆంధ్రప్రదేశ్ పునఃనిర్మాణ
సంకల్ప దీక్షాదక్షుడు
గౌరవనీయులైన
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారు...

జనచైతన్య రథసారథి
శ్రీ పవన్ కల్యాణ్ గారు
కమల వికాసం సృష్టించిన
శ్రీమతి పురందరేశ్వరి గారు
యువగళ గర్జనతో ఘీంకరించిన
శ్రీ లోకేష్ గారు
ఇతర మంత్రులతో నేడు
కొలువవుతున్న శుభసందర్భాన
మా హార్థికాభినందనలు



with Best Compliments from

NAVAYUGA

Navayuga Engineering Company Ltd.

AN ISO 9001:2015-QMS, AN ISO 14001:2015-EMS, AN ISO 45001:2018-QHSMS COMPANY

లోకేశ్‌ను కలిసిన టీడీపీ నేతలు



ముదినేపల్లి/ముదినేపల్లి రూరల్, జూన్ 11 : కైకలూరు నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ కొడాలి వినోద్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను కలసి కూటమి ఘన విజయం పట్ల అభినందనలు తెలపగా, కైకలూరు నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అత్యధిక మెజార్టీ సాధించటంలో నాయకులు చేసిన కృషిని లోకేశ్ మెచ్చుకుని వినోద్‌ను అభినందించారు. ఉండి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిగా వ్యవహరించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ కూడా లోకేశ్‌ను కలసి అభినందనలు తెలిపారు. తన పాదయాత్ర నుంచి పార్టీకి అందించిన సేవలు అభినందనీయమని నాగేంద్ర కుమార్‌ను లోకేశ్ కొనియాడారు. వైవాక గ్రామ పార్టీ నాయకుడు గోరు ముచ్చు శశికుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కొడాలి వినోద్‌ను కలిసి సన్మానించారు.



రాజధాని నిర్మాణానికి విరాళం ప్రకటించిన వైష్ణవి



ముదినేపల్లి, జూన్ 11: ముదినేపల్లికి చెందిన వైద్య విద్యార్థిని, అమరావతి మాజీ బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి అమరావతి రాజధాని నిర్మాణానికి రూ. 25 లక్షలు విరాళంగా ప్రకటించారు. త్వరలో డీడీని చంద్రబాబుకు అందజేస్తామని వైష్ణవి తన తండ్రి డాక్టర్ మనోజ్‌తో కలసి మంగళవారం మీడియాకు వెల్లడించారు.

గల్లా మాధవికి అభినందన



కైకలూరు, జూన్ 11: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవిని కైకలూరు టీడీపీ నేతలు మంగళవారం విజయవాడలో కలసి అభినందించారు. వీరా బత్తిన సుధా, కంచర్ల రామ కృష్ణ, రేమల్లి జార్జ్, చంటి, నాగరాజు, నంగెడ్ల పవన్ తదితరులు మాధవిని కలిశారు.

కూటమి విజయంపై ఏసురాజుకు సత్కారం

మండవల్లి, జూన్ 11: రాష్ట్రంలో టీడీపీ ఘన విజయం సాధించడంపై కొవ్వాడ లంకలో మంగళవారం విజయోత్సవాలు నిర్వహించారు. కూటమి విజయానికి కృషి చేసిన టీడీపీ రాష్ట్ర కొల్లేరు సాధికార కమిటీ చైర్‌పర్సన్ బలే ఏసురాజును ఘనంగా సత్కరించారు. ఏసురాజు మాట్లాడుతూ కొవ్వాడలంకలో ఇంటింటికి పైపులైన్లు ఏర్పాటుకు కామినేని శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారన్నారు. కూటమి నాయకులు ముంగర మల్లికార్జునరావు, కొండలరావు, శ్రీరామమూర్తి, సర్పంచ్ తిరుపతి వెంకన్న, ఘంటసాల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలుతున్న తెలుగు తమ్ముళ్లు

ముదినేపల్లి రూరల్, జూన్ 11: కేసరపల్లిలో బుధవారం సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో మండలం లోని పలు గ్రామాల నుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్ళడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రత్యేక వాహనాలను ఆయా గ్రామాల నాయకులు ఏర్పాటుచేసి కార్యకర్తలను తీసుకువెళ్ళడానికి సమాయత్తమయ్యారు. సింగరాయపాలెం గ్రామం నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా ర్యాలీగా వెళ్ళమన్నారు.

కలిదిండి నుంచి బస్సు ఏర్పాటు

కలిదిండి: బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకార సభకు ప్రజలు వెళ్లేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో దినతేజ్ తెలిపారు. బుధవారం కలిదిండిలో తెల్లవారుజామున 4.30 గంటలకు బస్సు బయలు దేరుతుందని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తరలిరావాలన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ప్రమాణ స్వీకారం వీక్షించేందుకు స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు వీక్షించాలని తెలిపారు.

ఎంపీ రామ్మోహన్‌కు మంత్రి పదవిపై సంబరాలు

ముదినేపల్లి, జూన్ 11 : కేంద్ర మంత్రివర్గంలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు స్థానం దక్కటంపై మంగళవారం ఉప్పరగూడెంలో బీసీ సంక్షేమ సంఘం, టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, పెదగొన్నూరు మాజీ సర్పంచ్ శివప్రసాద్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తాండ్ర పాపారాయుడి విగ్రహం వద్ద రామ్మోహన్ నాయుడు చిత్రపటానికి పాలభిషేకం చేసి, కేక్ కట్ చేశారు.

నూజివీడులో ఏఐటీయూసీ శిక్షణ తరగతులు

నూజివీడు, జూన్ 11: నూజివీడులో నిర్వహించే ఏఐటీయూసీ రాష్ట్ర శిక్షణ తరగతులను సంఘటిత, అసంఘటిత కార్మికుల విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య అన్నారు. ఆ యూనియన్ ముఖ్యనాయకుల సమావేశం నూజివీడు యూనియన్ ఆఫీసులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో సంఘటిత, అసంఘటిత కార్మికుల ప్రధాన సమస్యలు చర్చిస్తామన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు పాల్గొన్నారు.





కూలిన వంతెన

గతంలో పలుమార్లు హెచ్చరించిన 'ఆంధ్రజ్యోతి'



కలిదిండి, జూన్ 11 : పెదకొమ్మిలేరు డ్రెయిన్‌పై ఉన్న పోతుమర్రు - కొండూరు వంతెన మంగళవారం కూలిపోయింది. దీంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. 40 ఏళ్ల క్రితం ఈ వంతెన నిర్మించారు. ప్రస్తుతం ఈ వంతెన ఒక వైపు సగభాగం పూర్తిగా డ్రెయిన్‌లోకి కూలిపోయింది. వాహనాలు రాకపోకలు సాగించకపోవటంతో తృటిలో ప్రమాదం తప్పింది. శిథిలావస్థకు చేరిన ఈ వంతెనకు మరమ్మతులు చేపట్టాలని 'ఆంధ్రజ్యోతి' గతంలోనే కథనాలతో హెచ్చరించింది. వంతెన కూలిపోవటంతో చినతాడినాడ, తాడినాడ, కొండూరు గ్రామాల ప్రజలు కాళ్లపాలెం మీదుగా కలిదిండికి వెళ్లి వస్తున్నారు. చేపల, రొయ్యల చెరువుల వద్దకు వెళ్లాలంటే సుమారు 15 కిలోమీటర్లు చుట్టుతిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆక్వా రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కూలిన వంతెన సగ భాగం నుంచి తూములు ఏర్పాటు చేసి తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

నూజివీడు టౌన్, జూన్ 11: బైక్‌ను కారు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన నూజివీడు మండలం మీర్జాపురంలో జరిగింది. ఎన్టీఆర్ జిల్లా పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన కొండేటి ఆదిశేషు(63), షైనం అశోక్ (34) ద్విచక్ర వాహనంపై ఏలూరు జిల్లా నూజివీడు మండలం జంగంగూడెం గ్రామంలోని బంధువుల ఇంటి వద్ద అన్నప్రాసనకు హాజరై తిరిగి వెళుతుండగా మీర్జాపురం వద్ద వీరి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో వీరిద్దరూ తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు నూజివీడు రూరల్ ఎస్సై మల్లికార్జునరెడ్డి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






ప్రజానాయకునికి పట్టాభిషేకం..
ఆంధ్రరాష్ట్ర కలల రాజధాని అమరావతి
పునర్నిర్మాణానికి, ఆంధ్రరాష్ట్రం
సర్వముఖాభివృద్ధి చెందటానికి ఏకైక దిక్సూచి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
అని రాష్ట్ర ప్రజానికం ఇంతటి
గొప్ప విజయాన్ని అందించినందుకు
నా కృతజ్ఞతలు..
విజనరీ లీడర్, అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న
సందర్భంగా ఇవే నా హృదయపూర్వక
శుభాకాంక్షలు...
నూజివీడు కోటలు బద్దలు కొట్టి
ఆకోటపై తెలుగుదేశం జెండా నిలపెట్టి,
అహంకారంతో ఉన్న ప్రత్యర్థులపై
ఘనవిజయం సాధించిన
తెలుగుదేశం పార్టీ
నూజివీడు శాసనసభ్యులు
శ్రీ కొలుసు పార్థసారథి గారికి
శుభాభినందనాలు,
కార్యకర్తలకు, ప్రజలకు
కృతజ్ఞతలు..
మొరవినేని రమేష్
టిడిపి నాయకులు, నూజివీడు నియోజకవర్గం
సెల్ : 99894 46789

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 12-6-2024

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

విజయవాడ సిటీ

సంకల్ప బలం, క్రమశిక్షణ కలిగి ఉండాలి : కలెక్టర్



పెదవేగి, జూన్ 11 : సంకల్ప బలం, క్రమ శిక్షణ ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేశ్ అన్నారు. పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయం (జేఎన్వీ)లో జరుగుతున్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణలో భాగంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ మాట్లాడుతూ.. 'విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంటుంది. సంకల్పబలం ఎంతటి సమస్యనైనా తేలిగ్గా పరిష్కరిస్తుంది. ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు దోహదపడుతుంది. వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి, జీవన నైపుణ్యం, జాతీయ సమైక్యత, జాతినిర్మాణం అంశాలపై అవగాహన కల్పించడానికి ఎన్‌సీసీ శిక్షణ ఉపయోగపడుతుంది'.. అన్నారు. ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.ముఖర్జీ, హవల్దారు సత్యరాజ్, నవోదయ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎస్ఎస్.చంద్రశేఖర్, పెదవేగి తహసీల్దారు సూర్యప్రభ పాల్గొన్నారు.

రండి.. చూడండి!

నేడు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం.. కూటమిలో ఉట్టి పడుతున్న ఉత్సాహం

సార్వత్రిక ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ఘన విజయం. జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు ఎంపీ స్థానాన్ని కూటమి ఏకపక్షంగా గెలిచింది. ప్రజా తీర్పు పెను సునామీలా వైసీపీని తుడిచి పారేసింది. ఈ నేపథ్యంలో కూటమి పక్షాన నేడు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున ప్రజలు గన్నవరం దిశగా ప్రయాణం ఆరంభించారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వేలాది మంది ప్రత్యేక వాహనాల్లో ఆర్టీసీ బస్సుల్లో తరలి రావడానికి సొంత ఏర్పాట్లు చేసుకున్నారు.

- భారీగా తరలివెళ్తున్న జనం
- మంగళవారం రాత్రి నుంచే ఏర్పాట్లు
- ఏలూరు సమీపాన దూరప్రాంతం నుంచి వచ్చేవారికి అల్పాహార ఏర్పాట్లు
- ప్రతి నియోజకవర్గానికి నాలుగు బస్సులు
- ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెంలో ఎల్ఈడీ స్క్రీన్లు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కేడర్‌కు ఈ రోజు మహా పండుగ. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కేడర్ కూటమి ప్రమాణ స్వీకారం కనులారా చూసేందుకు గడిచిన మూడురోజులుగా ఉత్సాహ పడుతున్నారు. ఏ పరిస్థితుల్లోనూ తాము ప్రమాణస్వీకార ప్రాంతానికి తరలి వెళ్ళాల్సిందేననే పట్టుదలతో మంగళవారం రాత్రి నుంచే దూరప్రాంతాలైన శ్రీకాకుళం, విశాఖపట్నం కొంతమంది యువకులు ఉత్సాహంగా బైక్‌లపై ప్రయాణం ఆరంభించారు. మరికొంతమంది తమ ప్రైవేట్ వాహనాల్లో తెల్లవారుజాము నాటికి ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతానికి చేరుకుని ఆ తదుపరి గన్నవరం చేరేందుకు సన్నాహాల్లో ఉన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతుండటంతో ఆ మేరకు బీజేపీ కేడర్ హాజరయ్యేందుకు సొంత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆయా నియోజక వర్గాల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలంతా తమ వారందరికి దిశ నిర్దేశం చేశారు. కొందరి ముఖ్యనేతలు అందరికి ప్రభుత్వ పక్షాన పాస్‌లు అందేలా చూశారు. వాహనాలతో తరలివెళ్ళే నేతలు కొందరికి కారుపాస్‌లు సమకూర్చారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, కైకలూరు, నూజివీడు నియోజక వర్గాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నేతలు కూటమి పక్షాన హాజరు కాబోతున్నారు. సీనియర్ నేతలు అందరికి వి.వి.ఐ.పి పాస్‌లను అందజేశారు. దీనికి తోడు శ్రీకాకుళం నుంచి గన్నవరం వరకు మార్గాన పెద్దఎత్తున ట్రాఫిక్ జామయ్యే అవకాశాలు ఉండడంతో సాధ్యమైనంత మేర ముందుగానే సభా ప్రాంగణానికి హాజరు కావాల్సిందిగా పోలీస్ వర్గాలు ఇప్పటికే సూచనలు చేశాయి. సభకు హాజరయ్యే మహిళా నేతలు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు.

నియోజక వర్గానికి నాలుగు బస్సులు

నియోజక వర్గానికి నాలుగు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఆయా నియోజక వర్గాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కేడర్ యావత్తు ఈ బస్సుల్లోనే సర్దుకోవాలి. ముఖ్యనేతలు, పార్టీ బాధ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు వీలుగానే ఈ ఏర్పాటు చేశారు. ఇంకోవైపు నియోజక వర్గాల వారీగా మరికొంత మంది సొంత వాహనాలను సిద్ధం చేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయడంతో పాటు పాస్‌లను సమకూర్చారు. ఎవ్వరికి ఏ లోటు రాకుండా అన్ని ఏర్పాట్లను అధికారులు దగ్గరుండి చూసుకుంటున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల నుంచి తరలివచ్చే వారికోసం ఉదయాన్నే కొంచెం సేదతీరేందుకు ఉపాహారం అందించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏలూరు సమీపంలోని రామచంద్రా ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో, సమీపాన ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో, ఓల్డ్ నోవా ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీన్ని మంగళవారం సంబంధిత అధికారులు పరిశీలించారు. దూరప్రాంతాల నుంచి వస్తున్నందున వారి బాగోగులను ఉదయాన్నే చూడాల్సిందిగా కొంతమందికి బాధ్యతలు అప్పగించారు.



ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించేందుకు ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఎల్‌ఈడీ స్క్రీన్

• ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు

ఇదిలా ఉండగా బుధవారం జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నేరుగా తిలకించేందుకు వీలుగా ఎక్కడికక్కడ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో, రామకోటి మైదానంలో రెండు ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని స్వయంగా వీక్షించేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల కల్లా వీక్షకులు ఆయా ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. నూజివీడులో రోటరీ కల్యాణమండపంలో, జంగారెడ్డిగూడెంలో ఆలపాటి గంగాభవాని కల్యాణ మండపంలో, కాస్త పెద్ద ఎల్ఈడీ టీడీలు ఉన్నచోట్ల ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా ప్రజలకు అనువుగా వీక్షణ ఏర్పాట్లను చేస్తున్నారు.



ఏలూరు రామకోటిలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్

• కలెక్టరేట్‌కు విద్యుత్ కాంతులు..

ఏలూరు సిటీ : రాష్ట్రంలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కొలువు దీరబోతోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ముస్తాబవుతున్నాయి. ఇందులో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్‌ను, ఆర్‌ఆర్‌పేటలోని విద్యుత్ భవన్‌ను అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. విద్యుత్ కాంతులతో కలెక్టరేట్ భవనం విరాజిల్లుతోంది. ఆర్‌ఆర్‌పేటలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయం(విద్యుత్‌భవన్)ను విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు.



• వాహనాల దారి మళ్ళింపు

ఏలూరు క్రైం : చంద్రబాబు బుధవారం ఉదయం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా వాహనాల దారి మళ్ళింపునకు జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. రాజమండ్రి వైపు నుంచి వచ్చే వాహనాలను భీమడోలు నుంచి ద్వారకా తిరుమల, కామవరపుకోట, చింతలపూడి మీదుగా హైదరాబాద్ వైపు లేదా విజయవాడకు వెళ్ళడానికి అనుమతి ఇస్తున్నారు. గుండుగొలను సెంటర్ నుంచి వాహనాలను దారి మళ్ళిస్తున్నారు. ఒక వేళ ఏలూరు వద్దకు వాహనాలు వస్తే జంగారెడ్డిగూడెం రోడ్డులో నుంచి, మరికొన్నింటిని చింతలపూడి రోడ్డుకు పంపిస్తున్నారు. కలపర్రు టోల్‌గేటు వరకూ వాహనాలు వెళ్ళితే వాటిని తిరిగి వెనుకకు పంపించి ఏలూరు దుగ్గిరాల బైపాస్ వద్ద నుంచి కలపర్రు మీదుగా నూజివీడుకు పంపిస్తున్నారు. మరికొన్ని వాహనాలను సోమవరప్పాడు బ్రిడ్జి వద్ద నుంచి జంగారెడ్డిగూడెం వైపునకు, మరికొన్ని వంగూరు బ్రిడ్జి నుంచి చింతలపూడి రోడ్డు నకు పంపిస్తున్నారు. బుధవారం ఉదయం ఏలూరు మీదుగా వెళ్ళే వాహనాలను పోలీసులు తనిఖీలు చేసి పాస్ ఉంటేనే విజయవాడ వైపు పంపిస్తారు. విజయ వాడ వెళ్ళే బస్సులను నూజివీడు మీదుగా నడపడానికి చర్యలు చేపట్టారు. మరికొన్ని బస్సులు హనుమాన్‌జంక్షన్ నుంచి దారి మళ్ళించడానికి చర్యలు తీసుకున్నారు.

ఏపీఈఏపీ సెట్ ఫలితాల్లో అమ్మాయిలదే హవా!

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 11 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఈఏపీ సెట్ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదల లయ్యాయి. జిల్లా నుంచి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు మొత్తం 4,329 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 4204 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 3,257 మంది అర్హత సాధించగా 1,601 మంది బాలురు, 1,656 మంది బాలికలు ఉన్నారు. అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు మొత్తం 1,923 మంది రిజిస్టర్ చేసుకోగా, వీరిలో 1,794 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన వారిలో 1,599 మంది అర్హత సాధిం చగా, బాలురు 386 మంది, బాలికలు 1,213 మంది ఉన్నారు. అబ్బాయిల కంటే అమ్మాయిలే మెరుగైన ఫలితాలు సాధించారు.







